Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

P.V.Narayana
☎ : (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 107 విశాఖపట్నం, 02 ఫిబ్రవరి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

# ఆదాయం 30.8 లక్షల కోట్లు- అంచనా వ్యయం 46.7 లక్షల కోట్లు

## 2024-25 సంవత్సరానికి నిర్మలమ్మ మధ్యంతర అకౌంట్ బడ్జెట్




భారత దేశ అభివృద్ధికి రాబోయే ఐదేళ్ల కాలం స్వర్ణయుగం కానుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. గడిచిన పదేళ్ల ఎన్డీయే పాలనలో దేశంలో పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేశామన్నారు. తమ సర్కారు కృషితో పదేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగిందని చెప్పారు. పేదరిక నిర్మూలనకు రాబోయే రోజుల్లోనూ కృషి చేస్తామని, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని చెప్పారు. వారి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం సాయం చేస్తుందని వివరించారు. స్వయం సహాయక బృందాల ద్వారా కోటి మంది మహిళలు లక్షాధికారులు అయ్యారని తెలిపారు. ప్రస్తుతం లక్ పతీ దీదీ టార్గెట్ ను రెండు కోట్ల నుంచి మూడు కోట్లకు పెంచుతున్నట్లు మంత్రి నిర్మల చెప్పారు. పరిశోధన, సృజనాత్మకతకు రూ.లక్ష కోట్ల నిధిని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. గురువారం మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. మరిన్ని వివరాలు ..

2024 - 25 అంచనా బడ్జెట్ రూ.47.66 లక్షల కోట్లు, రుణాలు మినహా రాబడి : రూ.30.80 లక్షల కోట్లు, రెవెన్యూ రాబడి : 26.02 లక్షల కోట్లు, ప్రణాళిక వ్యయం : రూ.11.11 లక్షల కోట్లు, అప్పులు : రూ.11.75 లక్షల కోట్లు, మార్కెట్ నుంచి నిధుల సమీకరణ : రూ. 14.13 లక్షల కోట్లు, సవరించిన రెవెన్యూ వ్యయం : రూ. 44.90 లక్షల కోట్లు.

**ఎఫ్ డీఐకి మంత్రి నిర్మల కొత్త నిర్వచనం..**

ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్ మెంట్ (ఎఫ్ డీఐ) కి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త నిర్వచనం చెప్పారు. ఎఫ్ డీఐ అంటే.. ఫస్ట్ డెవలప్ ఇండియా అంటూ మంత్రి నిర్వచించారు. కాగా, నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం పెట్టుబడులకు స్వర్ణయుగంగా మారిందని నిర్మల చెప్పారు. విదేశీ పెట్టుబడులు రికార్డు స్థాయిలో వస్తున్నాయని తెలిపారు.

**కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్**

దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు సౌర విద్యుత్ వెలుగులు అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సౌర విద్యుత్ వాడకాన్ని ప్రోత్సహించడంతో పాటు పేద, మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు కేంద్రం కృషి చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. రూఫ్ టాప్ సోలారైజేషన్ ద్వారా ఉచితంగా విద్యుత్ అందిస్తామని మంత్రి తెలిపారు. సోలారైజేషన్ ద్వారా రూ.15 వేల నుంచి రూ.18 వేల వరకు ఆదా అవుతుందని వివరించారు. అంతే కాదు, రూఫ్ టాప్ సోలారైజేషన్ ద్వారా ఉత్పత్తి అయినదాంట్లో మిగులు విద్యుత్ ను డిస్కమ్ లకు విక్రయించవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్ గ్రిడ్ ఏర్పాటు కోసం ఈ బడ్జెట్ లో రూ.8,500 కోట్లు కేటాయించినట్లు మంత్రి చెప్పారు.

**వివిధ సంక్షేమ, ఇతర పథకాలకు కేటాయింపులు**

గ్రామీణ ఉపాధి హామీ: రూ.86 వేల కోట్లు, ఆయుష్మాన్ భారత్: రూ.7,500 కోట్లు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు: రూ.6,200 కోట్లు, సెమీ కండక్టర్స్, డిస్ప్లే ఎకో వ్యవస్థల తయారీ: రూ.6,903 కోట్లు, గ్రీన్ హైడ్రోజన్ మిషన్: రూ.600 కోట్లు.

**బడ్జెట్ లో ఏ శాఖకు ఎంతిచ్చారంటే..!**

కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రక్షణ రంగానికి పెద్ద పీట వేసింది. దేశ రక్షణ విషయంలో రాజీ పడే సమస్యే లేదని ఈ కేటాయింపుల ద్వారా ఎన్డీయే సర్కారు స్పష్టం చేసింది. ప్రస్తుత మధ్యంతర బడ్జెట్ లో రక్షణ శాఖకు రూ.6.2 లక్షల కోట్లు కేటాయించినట్లు కేంద్ర

(మిగతా 2లో)

## ప్రతీ ఆదివారం మధ్యాహ్నం 2.30 డాక్టర్. సి.వి సర్వేశ్వర శర్మ రేడియో సీరియల్



**అమలాపురం, (విశాఖ సమాచారమ్):** ఆకాశవాణి విశాఖకేంద్రం పదమూడు మంది శాస్త్ర వేత్తల పరిశోధనలను సజీవ రీతిలో చిత్రీకరించి రేడియోలో ప్రసారానికి అనువుగా రాయవలసిందిగా కోనసీమ సైన్సు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్. సి.వి. సర్వేశ్వరశర్మను కోరింది.

ఆవిధంగా రాసిన పరిశోధనలను ప్రతి ఆదివారం మధ్యాహ్నం గం.2.30. ని॥లకు ప్రసారం చేయనున్నట్లు ఆకాశ వాణి విశాఖకేంద్రం డాక్టర్ సర్వేశ్వర శర్మకు తెలియజేసింది.

శాస్త్రవేత్త ఏ విధంగా పరిశోధనల వైపు మొగ్గుచూపి ఏరకమైన ఆసక్తికరమైన పరిణామాలలో సరికొత్త విషయాలు కనుగొన్నది ఈ కార్యక్రమంలోని ప్రత్యేకత.

సర్వేశ్వరశర్మ రేడియో సీరియల్ ప్రసారం వార్త తెలుసుకున్న పలువురు సందేశాలు పంపుతూ అభినందించగా సీబీఐడీ మాజీ జెడి.వి.లక్ష్మినారాయణ ఫోన్ చేసి అభినందించారు.

ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ఆసక్తిగల ప్రతిఒక్కరికి ఈ సీరియల్ మంచి ప్రేరణ కల్గిస్తుందని సర్వేశ్వర శర్మఒక ప్రకటనలో తెలియ జేశారు. ఫిబ్రవరి 4 వ తేదీ మధ్యాహ్నంగం..2.30ని॥లకు సీరియల్ ప్రసారం ప్రారంభం అవుతుంది.

## 5వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 5వ తేదీ సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి.ఈమేరకు గురువారం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారని అసెంబ్లీ కార్యదర్శి డా.పిపికె రామాచార్యులు తెలియజేశారు.5వ తేది సోమవారం

(మిగతా 2లో)

## జనసేనతో పొత్తు ఉంది



ఏపీలో పొత్తులపై రాష్ట్ర బీజేపీ చీఫ్ పురందేశ్వరి మరోసారి తమ వైఖరి వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే జనసేనతో బీజేపీకి పొత్తు ఉందని స్పష్టం చేశారు. బీజేపీతో తెగదెంపులు చేసుకున్నామని జనసేన కూడా ఎక్కడా

(మిగతా 2లో)

## డాల్ఫిన్ హిల్స్, యారాడ బీచ్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో మిలాన్ 2024 కార్యక్రమాలు జరుగనున్న సందర్భంగా యారాడ ప్రాంతంలో డాల్ఫిన్ హిల్స్ , యారాడ బీచ్ ప్రదేశాల నందు పరిశుభ్రతా పనులు చేపట్టాలని జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కే.ఎస్. విశ్వనాథన్, నేవెల్ కమాండర్ సివిల్ మిలిటరీ లైసెన్ ఆఫీసర్ కిషోర్ తో కలిసి యారాడ ప్రాంతంలో డాల్ఫిన్

(మిగతా 2లో)

## దక్షిణలో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 4వ జోన్ 36వ వార్డు పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సమానంగా జగనన్న పాలన ఉందని, ఆయన నాయకత్వంలో ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. 36వ వార్డు పరిధిలో జీవీఎంసీ నిధులతో సుమారు రూ. 31.80 లక్షల వ్యయంతో తారు రోడ్ల పునర్నిర్మాణానికి రెల్లివీధి పోలమాంబ గుడి వద్ద సుమారు రూ. 14.00 లక్షల వ్యయంతో సామాజిక భవనం నిర్మాణానికి, మంతావారి వీధిలో సుమారు రూ. 21.90 లక్షల వ్యయంతో సామాజిక భవనం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామన్నారు.

అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని, జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రభుత్వం నుండి

(మిగతా 2లో)

## ఆర్ట్ అఫ్ లివింగ్‌తో డైట్ కళాశాల ఎం.ఓ.యు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాల ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గురుదేవ్ శ్రీ రవి శంకర్ స్థాపించిన "ఆర్ట్ అఫ్ లివింగ్" తో ఎం ఓ యు కుదుర్చుకున్నారు. ఈ ఎం ఓ యు కార్యక్రమం గురుదేవ్ శ్రీ రవి శంకర్ చేతులు మీదుగా జరగడం తమ అదృష్టం గా భావిస్తున్నామని కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ ఈ ఎం ఓ యు ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు ఆర్ట్ అఫ్ లివింగ్ ద్వారా నిర్వహిస్తారని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ గురుదేవ్ శ్రీ రవి శంకర్ ఎల్లపుడు వసుధైక కుటుంబం అనే నినాదంతో యావత్తు ప్రజానికానికి స్ఫూర్తి ని నింపుతున్నారు . అసోసియేట్ డీన్ అకాడెమిక్స్ కృష్ణ నాగ్ మాట్లాడుతూ ఈ ఎంఓయూ ఆంధ్ర ప్రదేశ్ లో అతి తక్కువ ఇంజనీరింగ్ విద్యా సంస్థలు తీసుకున్నాయి అని అందులో డైట్ కళాశాల

(మిగతా 2లో)

# జీవీఎంసీలో 18 మందికి టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి పొందినవారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో జీవీఎంసీ నందు ఆఫీస్ సబార్డినేటర్లు, పీహెచ్ వర్కర్లు, నాన్ పీహెచ్ వర్కర్లకు టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి నియమామక ఉత్తర్వులను అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ టాక్స్ కలెక్టర్లుగా పదోన్నతి పొందిన వారు జీవీఎంసీలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందడంతో పాటు జీవీఎంసీ యొక్క ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, A.O (ఎడ్మిన్) పి.పద్మజ, పర్యవేక్షకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం వేదికగా ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు గావించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర స్థాయి ఆడుదాం - ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం ఆయన ఛాంబరులో జరిగింది.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం బస్సు, రైల్వేస్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్సు, రైల్వే స్టేషన్ల నుండి క్రీడాకారులు వసతి గృహానికి, క్రీడా ప్రాంగణానికి రాక,పోకలు సాగించేలా రవాణా సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు, పురుష క్రీడాకారులకు కేటాయించే వసతి గృహాల్లో అన్ని మౌళిక సదుపాయాలతో పాటు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వసతి గృహం వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఉంచాలని పేర్కొన్నారు. నాణ్యమైన అల్పాహారం, భోజనాన్ని క్రీడాకారులకు అందించాలని సూచించారు. ఒక్కో క్రీడకు ఒక నోడల్ అధికారిని నియమించి పర్యవేక్షించాలని ఆదేశించారు.

క్రీడా మైదానాలను పరిశీలించి అవసరమైన చర్యలను త్వరితగతిన చేపట్టాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డి.ఎస్.డి.ఓ జూన్ గేలియట్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | శుక్రవారం 02-02-2024<br>శోభకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయణం , హేమంత ఋతువు<br>పుష్య మాసం |
| తిథి | : బ. సప్తమి ఉ. 11.24 |
| నక్షత్రం | : స్వాతి రా. 01.56 |
| వర్జ్యం | : లేదు |

# షర్మిల ఢీల్లి దీక్షకు తరలివెళ్లిన సుందరపు ఈశ్వరరావు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హెూదా సాధ్యమవుతుందని ప్రచారం చేస్తున్న షర్మిల తాజాగా కేంద్ర బడ్జెట్ సమావేశాలను ప్రత్యేక హెూదా డిమాండ్ కోసం పోరాటం చేయడానికి వేదికగా చేసుకోబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన చట్టంలోని హామీల అమలు కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.ఈ మేరకు పక్కా వ్యూహంతో ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటికే లేఖ రాసిన ఆమె నేడు ఢిల్లీ వేదికగా ప్రత్యేక హెూదా కోసం, విభజన చట్టంలోని హామీల అమలు కోసం దీక్ష చేపట్టనున్న తరుణంలో పార్టీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికే టికెట్ రేస్ లో ఉన్న అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరపు ఈశ్వరరావు,పరవాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.ఆర్.నాయుడులు ఏపీకి కేంద్రం అన్యాయం చేస్తుందని ఢిల్లీ వేదికగా పోరాటం చేయనున్న షర్మిల చేసే పోరాటంలో పాల్గొననున్నట్లు సుందరపు ఈశ్వరరావు తెలిపారు.ఈ తరుణంలో ఒకరోజు ముందుగానే వెళ్లిన వారు ఆంధ్రాభవన్ లో పలువురు సీనియర్ నాయకులను కలసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించామన్నారు.

# గ్రామాల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేయాలి-జనసేన



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలం జనసేన పార్టీ ముఖ్య నాయకులు మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులతో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అచ్యుతాపురం మండల పార్టీ అధ్యక్షులు రాంబిల్లి మండల పార్టీ ఇంచార్జ్ బయలుపూడి శ్రీరామదాసు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొరల ఆధ్వర్యంలో గురువారం మండల పార్టీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రానున్నందున ఈ రెండు నెలలు నాయకులందరూ గ్రామాల్లోనే ఉంటూ అధికార పార్టీ ప్రతిపక్షాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనాల్లో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయేది జనసేన తెలుగుదేశం ఉమ్మడి పార్టీ అని పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చోడపల్లి ప్రసాద్, నాయకులు రుత్తల శ్రీను, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 9న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే), పలు ఆరోగ్య కార్యక్రమాల పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు అధ్యక్షతన ఆరోగ్య పర్యవేక్షకులకు (సూపర్ వైజర్స్) గురువారం వైద్య ఆరోగ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన డీ వార్మింగ్ డే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని, సం. నుండి 19 సం.వరకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించి నులి పురుగులను నిర్మూలించడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. తద్వారా పిల్లల్లో రక్తహీనత నివారణ, వారి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల వారీగా ఉన్న మొత్తం అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలలో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న పిల్లలు, విద్యార్థుల సంఖ్య వివరాలు, ప్రణాళిక, నివేదికలను ఆరోగ్య కార్యాలయానికి విధిగా సమర్పించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. జెఏఎస్ ప్రోగ్రామ్స్ లో కంటి వెలుగుకు సంబంధించి గుర్తించిన కేటరాక్ట్ సమస్యలున్న 792 మందికి ఈ నెల1 నుండి 15 వరకు శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి, విజయనగరం పుష్పగిరి, విశాఖ శంకర్ ఫౌండేషన్ లలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని, నిర్దేశించిన తేదీల ప్రకారం వారిని సిద్ధం చేయాలన్నారు. రవాణా సౌకర్యం కల్పించి ఆసుపత్రులకు చేర్చడం జరుగుతుందని ఆయన వివరించారు. జెఏఎస్-2 లో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సకు అర్హులైన వారికి తగు నిర్దేశనం చేయాలని, ఆరోగ్యశ్రీ ద్వారా అందజేయు వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాదులు ప్రబలకుండా ఎప్పటికపుడు ఆరోగ్య సర్వేలు చేయాలని, ఎక్కడైనా జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి సత్వరమే చికిత్స అందజేయాలన్నారు. డ్రైడే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. పిల్లల్లో వ్యాధి నిరోధక టీకాలు శతశాతం లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గర్భిణీ, బాలింతలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలందించి, హై రిస్క్ గర్భిణీ ల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేసి మాతృ మరణాలు జరగకుండా కృషి చేయాలన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బియస్ కె అధికారి డాక్టర్ డి.భాస్కరరావు, జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు, డిఎంఓ డాక్టర్ టి. జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, అఫ్తాల్మిక్ ఆఫీసర్ నగేష్ రెడ్డి, ఏఎంఓ సూర్యనారాయణ, శంకర్, సన్యాసిరావు, విజయ లక్ష్మి,జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు మంచినీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరాకు సంబంధించిన సోముదేవుపల్లిలో ప్రధాన నీటి సరఫరా పంపు పెనుగొల్లు ధర్మవరం వద్ద మరమత్తులుకు గురైనందున నీటి పంపింగు జరగకపోవడం వలన శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటూ పాతవీధి, తులసినగర్, ఓరుగంటివారి వీధి,రంగవారి వీధి, ఉలక్ పేట, ఎస్. సి. కాలనీ, కాకివాని వీధి, భావనరుషి గుడి వీధి, ధర్మవరం, కోర్టుపేట,గాంధీనగర్, కొత్తపేట,మిలట్రీ కాలనీ,యానాద్రి కాలని, నెహ్రూనగర్, ద్వారకా నగర్, ఫైర్ ఆఫీసు కాలని, ఏ.యస్.ఆర్ కాలని, రాంనగర్, ఎన్.టి.ఆర్ కాలని ఇలా 4 నుంచి 19 వార్డులకు నీటి సరఫరా జరగదని మున్సిపల్ ఇంజనీర్ అధికారి తెలిపారు.పైన తెలిపిన వార్డులలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయనున్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## ఆదాయం 30.8 లక్షల కోట్లు- అంచనా వ్యయం 46.7 లక్షల కోట్లు

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. విమానయాన రంగంలో కొత్త విమాన సర్వీసులను తీసుకొస్తామని, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు వైమానిక సేవలను మరింతగా విస్తరిస్తామని మంత్రి చెప్పారు. ఇందుకోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా కేటాయింపులు చేసినట్లు తెలిపారు. వందే భారత్ ట్రైన్లతో రైల్వేలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు. మిగతా రైళ్ల బోగీలను కూడా వందేభారత్ స్థాయిలో తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

ఏ శాఖకు ఎంతంటే.. (రూ. లక్షల కోట్లలో), ఉపరితల రవాణా, జాతీయ రహదారులకు రూ. 2.78, రైల్వే శాఖకు రూ. 2.55, ప్రజా పంపిణీ శాఖకు రూ.2.13, హెూం శాఖకు రూ. 2.03, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.1.77, రసాయనాలు, ఎరువులకు రూ.1.68, కమ్యూనికేషన్ రూ.1.37, వ్యవసాయం, రైతు సంక్షేమానికి రూ.1.27.

**రూ.7 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు**

మధ్యంతర బడ్జెట్ లో వేతన జీవులకు ప్రభుత్వం ఊరట కల్పించింది. ఏడాదికి రూ.7 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ప్రకటించారు. కొత్త పన్ను విధానం ఎంచుకున్న వారికి ఈ మినహాయింపు వర్తిస్తుందని బడ్జెట్ స్పీచ్ లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఉద్యోగులను కొత్త పన్ను విధానం వైపు ప్రోత్సహించేందుకు ఈ మినహాయింపును ప్రకటించినట్లు తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబులలో మాత్రం ఎలాంటి మార్పులేదని వివరించారు.

ఈ ఏడాది ప్రభుత్వానికి పన్నుల ఆదాయం రూ.26.02 లక్షల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇక కార్పొరేట్ పన్ను శాతం విషయానికి వస్తే.. ఇప్పటి వరకు కార్పొరేట్ ట్యాక్స్ 30 శాతం ఉండగా.. ఇకపై కార్పొరేట్ల నుంచి 22 శాతం ట్యాక్స్ వసూలు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రత్యక్ష పన్నులు మూడు రెట్లు పెరగగా.. పరోక్ష పన్నుల్లో చెప్పుకోదగ్గ మార్పు లేదని మంత్రి వివరించారు. 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ ఆదాయం రూ.30.08 లక్షల కోట్లు కాగా.. ద్రవ్యలోటు 5.8 శాతంగా ఉందని మంత్రి చెప్పారు. ఇక ఈ ఏడాది అప్పులు రూ. 14 లక్షల కోట్లు అని మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

బడ్జెట్ ప్రసంగంలో 'జీడీపీ'కి కొత్త అర్థం చెప్పిన నిర్మల దేశంలోని అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టి మంత్రి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. మద్దతు ధర, పెట్టుబడి సాయంతో ఆదుకున్నామని చెప్పారు. గత పదేళ్లలో 11.8 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో సాంకేతికతను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు ఫసల్ బీమా యోజన కింద పంట బీమా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పెంచడానికి వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. డెయిరీ రైతుల సమగ్రాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఆయిల్ సీడ్స్ రంగంలో ఆత్మనిర్భరత సాధిస్తామని మంత్రి చెప్పారు. కాగా, జీడీపీ అంటే తమ ప్రభుత్వ దృష్టిలో గవర్నెన్స్, డెవలప్ మెంట్, ఫర్ఫార్మెన్స్ అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త అర్థం చెప్పారు.

**పార్లమెంట్ లో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**

లోక్ సభలో మధ్యంతర బడ్జెట్ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. పదేళ్ల క్రితం 2014లో దేశ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని... ఈ పదేళ్లలో ప్రధాని మోదీ డైనమిక్ లీడర్ షిప్ లో దేశ ఆర్థిక పరిస్థితి ఉచ్ఛస్థితికి చేరుకుందని నిర్మల తెలిపారు. మోదీ నాయకత్వంలో అమలు చేసిన సంస్కరణలు ఆర్థిక స్థితి మెరుగు పడటానికి దోహదపడ్డాయని చెప్పారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదం దేశ ఆర్థిక మూలాలను పటిష్ఠం చేసిందని అన్నారు.

ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములయ్యారని నిర్మల చెప్పారు. నూతన సంర్కరణలతో కొత్త పారిశ్రామికవేత్తలు పుట్టుకొచ్చారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దశ, దిశ ఏర్పడిందని చెప్పారు. వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అండగా నిలబడిందని అన్నారు. అన్నదాతలకు కనీస మద్దతు ధరను దశల వారీగా పెంచామని తెలిపారు. పేదలు, మహిళలు, యువత, అన్నదాతలను శక్తిమంతం చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు.

ఇంటింటికీ విద్యుత్, ఉపాధి, తాగునీరు అనేది మన దేశ అభివృద్ధికి నిదర్శనమని నిర్మల తెలిపారు. 78 లక్షల మంది వీధి వ్యాపారులకు ఆర్థికసాయం అందించామని చెప్పారు. రూ. 2.20 లక్షల కోట్ల పూచీకత్తు లేని రుణాలను అందించామని తెలిపారు. పేదలకు జన్ ధన్ ఖాతాల ద్వారా రూ. 34 లక్షల కోట్లను అందించామని చెప్పారు. 2047 నాటికి పేదరికం, అసమానత లేకుండా చేయడమే తమ లక్ష్యమని అన్నారు.

**బడ్జెట్ కు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్**

ప్రధాని నరేంద్ర మోదీ అధ్వర్యంలో సమావేశమైన కేంద్ర కేబినెట్.. మధ్యంతర బడ్జెట్ కు ఆమోదం తెలిపింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రవేశ పెట్టే ఈ బడ్జెట్ లో వివిధ వర్గాలకు ఊరట కలిగించే నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, తాత్కాలిక బడ్జెట్ కావడంతో పెద్ద పెద్ద అంచనాలు పెట్టుకోవద్దంటూ మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.

బడ్జెట్ లో ఈసారి కూడా వేతన జీవులకు ఊరట కలిగించేలా ఆదాయ పన్నుకు సంబంధించి మినహాయింపులు ప్రకటించే అవకాశం ఉందని, ఉద్యోగ కల్పన, నిర్మాణ రంగాలకు ప్రత్యేక కేటాయింపులు చేస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. కాగా, పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో ప్రభుత్వం వరుసగా ఐదో ఏడాది కూడా నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకోలేక పోయిందని ఆర్థిక విశ్లేషకులు చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.51 వేల కోట్ల పెట్టుబడుల ఉపసంహరణకు కేంద్రం టార్గెట్ గా పెట్టుకోగా.. డీఐపీఏఎం వెబ్ సైట్ ప్రకారం ఇప్పటి వరకు కేవలం రూ.10,051.73 కోట్లు మాత్రమే సమీకరించగలిగింది.

## 5వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు

ఉదయం 10 గం.లకు వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవనంలో శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు.

## జనసేనతో పొత్తు ఉంది

చెప్పలేదు.... కనుక మాతో పొత్తులో ఉన్నట్టే అని వెల్లడించారు. అంతకుమించి ఇతర పార్టీలతో పొత్తులపై బీజేపీ కేంద్ర నాయకత్వానిదే అంతిమ నిర్ణయం అని అన్నారు. బీజేపీ పొత్తు కచ్చితంగా ఐదు కోట్ల ఆంధ్రులతో ఉంటుంది అని మీడియా ముఖంగా చెబుతున్నా అని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఏపీలో బీజేపీ ఎన్నికల సన్నద్ధత నేటితో ప్రారంభమైందని తెలిపారు.

## డాల్ఫిన్ హిల్స్, యారాడ బీచ్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

హిల్స్ వై జంక్షన్, లైట్ హౌస్ , డాల్ఫిన్ కోవ్ పాయింటు నుండి బీచ్ వరకు మెట్ల మార్గం, బీచ్ ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిలాన్ 2024 సందర్భంగా 50 దేశాల ప్రతినిధులు, అతిథులు, నేవెల్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన నున్నందున యారాడ లో గల డాల్ఫిన్ హిల్స్ నుండి యారాడ బీచ్ వరకు హెల్త్ ట్రెక్, యోగా, అతిథులకు ఆతిథ్యం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఆయా ప్రదేశాలలో పారిశుద్ధ్యం నిర్వహణను చేపట్టి త్వరితగతంగా సంబంధిత పనులను పూర్తి చేయాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు. జీవీఎంసీ పరిధిలో గల యారాడ, బీచ్ ప్రాంతాల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సింహాచలం, పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్ రావు, సహాయ వైద్యాధికారులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణలో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

ఏదో ఒక లబ్ధి చేకూరుతుందన్నారు. దక్షిణ నియోజకవర్గంలో వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం కానీ జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రజలకు ఎంతో సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ అఫ్ లివింగ్‌తో డైట్ కళాశాల ఎం.ఓ.యు

ఉండటం గర్వకారణమన్నారు. ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు శ్వాస, ధ్యానం మరియు యోగా కార్యక్రమాలలో శిక్షణ ఇచ్చి వారిని ఒత్తిడిని జయించేలా తీర్చిదిద్దుతారని ప్లేస్మెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్ తెలియజేశారు. ఈ ఎం ఓ యు కార్యక్రమంలో , ప్లేస్మెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 02-02-2024

# స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగంలో ఏయూ వేగంగా ప్రగతి సాధిస్తోంది



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలలో ఏయూ వేగంగా ప్రగతి సాధిస్తోందని పర్డ్యు యూనివర్సిటీ ఎంటర్‌ప్యూనర్‌షిప్ ప్రోగ్రాం కన్సల్టెంట్ జూలియాన కాసవాన్ అన్నారు. గురువారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గత కొన్నిరోజులుగా ఏయూ ఆ హబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలలో భాగస్వామి కావడం జరిగిందని వీసీ ప్రసాద రెడ్డికి తెలియజేశారు. ఏయూ స్టార్టప్ వ్యవస్థ ఎంతో వేగంగా ప్రగతిని సాధిస్తోందన్నారు. పర్డ్యు యూనివర్సిటీకి సారూప్యత కలిగిన విధంగా ఇక్కడ వసతులు, వనరులు ఉన్నాయన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఎంటర్‌ప్యూనర్ ఎకో సిస్టమ్ నిర్మించి, అభివృద్ధి చేసిన విధానం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. విశాఖ నగరం ఎంతో సుందరంగా ఉంటుందన్నారు. బీచ్ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. తాను నగరంలో ట్రెక్కింగ్ చేసి దేవాలయాలను సైతం సందర్శించానని, విశాఖలో తన అనుభూతులను ఆమె పంచుకున్నారు. పర్డ్యుయూనివర్సిటీలో గత 12 సంవత్సరాలుగా స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలలో పనిచేస్తోందన్నారు. ఏయూలో కేవలం రెండు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి 150కిపైగా స్టార్టప్ సంస్థలు ఇక్కడ పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పర్డ్యు యూనివర్సిటీతో సంయుక్తంగా కోర్సులను నిర్వహించే దిశగా కృషి చేయాలని సూచించారు. రెండు వర్సిటీలు సంయుక్తంగా డబుల్ డిగ్రీ, ట్విన్నింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించే దిశగా పనిచేయాలని చెప్పారు. అనంతరం వర్సిటీ తరపున జూలియాన కాసవాన్‌ని సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ ఆ హబ్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గానికి రోడ్డు మార్గం

భూమి నుండి స్వర్గానికి చేరుకోడానికి ఏకైక మార్గం భారతదేశ ఆఖరి గ్రామం, బద్రీనాథ్ క్షేత్రం నుండి 5km దూరం లో వుండే చిన్న గ్రామం, ఈ గ్రామం చివ రన నుండి సరస్వతి నది కొంత దూరం ప్రవహించాక అలకనందనది లో కలిసి అంతర్వాహినిగా ప్రవహి స్తుంది. ఇక్కడే సరస్వతీమాత ఆలయం కూడా ఉం టుంది. పాండవులు ఈ మార్గం ద్వారానే స్వర్గానికి చేరుకున్నారని ప్రతీతి.

ఈ సరస్వతినది పక్కన - భీమపుల్ అనే ఒక పెద్ద రాతిబండ ఉంటుంది. పాండవులు నదిని దాటడానికి భీముడు ఈ రాతిని ఒక వంతెన గా ఏర్పాటు చేసాడు అంటారు. ఈ రాతిమీద భీముని వేలిముద్రలు వున్నట్లుగా పెద్దపెద్ద అచ్చులున్నాయి వంతెన దాటాక స్వర్గారోహణ మార్గం. 'మన' నుండి 'చట్మో' 8km ప్రారంభం అవుతుంది.

మార్గమధ్యలో భృగుమహర్షి ఆశ్రమం కన్పిస్తుంది. తరువాత మాతమూర్తి ఆలయం కన్పిస్తుంది. ఈవిడే నరనారాయణుల కన్నతల్లిగాచెప్తారు. ఈ ప్రాంతం 14,000 అడుగుల ఎత్తులో ఉంటుంది. తర్వాత కుబేర్మకుట్ అనే ప్రాంతం వస్తుంది. ఇక్కడే కుబేరుడి పుష్పక విమానాన్ని రావణాసురుడు బల వంతంగా తీసుకున్నాడంటారు. ఇక్కడినుండి 5km ప్రయాణం చేసాక వసు ధార జలపాతం వస్తుంది.ఇక్కడే అష్ట వసువులు దాదాపు 1000 సం॥ తపస్సు చేసినట్లు చెప్తారు. ఈ జలపాతం దాదాపు 120మీ ఎత్తునుండి పడుతుంది. ఇక్కడ గాలులు బలంగా వీస్తుండడం చేత ధార చాలా పలుచగా నీటి తుంప రలవలె పడుతుంది.అందుకే పాపులపై ఈ జలధార పడదు అని చెప్తారు.

సతోపంత్ అనేది త్రిభుజా కృతి లో వుండే సరస్సు.ఇది 5 పర్వతాల మధ్య వుండే సుందర మైన స్వచ్ఛ మైన నీరు ఉండే సరస్సు. ఇక్కడే ఏకాదశి రోజున త్రిమూర్తులు స్నానం చేస్తారని గంధర్వులు పక్షుల రూపంలో వారిని సేవిస్తారని చెప్తారు. ఏకాదశి రోజున ఇక్కడ పక్షుల సమూహాన్ని చూడవచ్చు.ఇక్కడే భీముడు తనువు చాలించాడని చెప్తారు.

సతోపంత్ నుండి స్వర్గా రోహిణం 8 km:- ఈ మార్గం బహు కష్టంగాను ప్రయాణానికి దుస్సహం గాను చెప్తారు. మార్గంలో ద్రకుండ్, సూర్యకుండ్ అనే సరస్సులు ఉంటాయి. ఇక్కడినుండే ధర్మరాజు మాత్రమే ఒక కుక్క తోడురాగా స్వర్గానికి ప్రయాణించాడు అంటారు.

నిజానికి "స్వర్గారోహిణి" అనేది 6 పర్వతాల సమూహం గా చెప్తారు. ఇందులో స్వర్గారోహిణి 1 అనేది ముఖ్యమైంది.ఇది ఉత్తరాఖండ్రాష్ట్రం లోని ఉత్తరకాశి జిల్లాలోని ఘర్వాల్ హిమాలయ ప్రాంతానికి చెందినది. దీనికి పడమర వైపు గంగోత్రి పర్వత సముదాయం ఉంటుంది. ఈ స్వర్గా రోహిణి పర్వతాగ్రం (20512 అ ఎత్తు లో , 6252 m) మబ్బులలో ఉంటుందని అది 3 మెట్లు వలే ఉంటుంది అని అవి ఎక్కి పైకి వెళితే మబ్బు లలో మరో 4 మెట్లు ఉంటాయని అవి కూడా ఎక్కి పైకివెళితే స్వర్గముఖ ద్వారానికి చేరుకుంటామని చెప్తారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా మీడియా నడవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజలు ప్రభుత్వానికి వారధి లా మీడియా నడుచుకుంటూ, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటిని వారు సద్వినియోగం చేసుకునే విధంగా మీడియా సహకరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు కోరారు. అనకాపల్లి సిపిఐ గోవిందరావు భవనంలోని విజయ్ కుమార్ హాల్లో గురువారం ఫోర్ సైడ్స్ ఛానల్ లోగో ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి వై ఎన్ భద్రం మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే విధంగా ఈ ఛానల్ ఉండాలని కోరారు. ఫోర్ సైడ్స్ ఛానల్ బాధ్యుడు షణ్ముఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలకా సత్యనారాయణ, వైసీపీ యువ నాయకుడు ఉగ్గిన అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## పదవులు పొందడానికి బీసీలపై ప్రేమ - కేశన శంకరరావు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పదవులు పొందడానికి బీసీలపై ప్రేమ చూపించి, తర్వాత మర్చిపోతున్నారని బీ.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు కేశన శంకరరావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఉదయం పెద వాల్తేరు లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పదవి పొందే వరకు బీ.సి.ల అభ్యున్నతే లక్ష్యమనే నేతలు చెప్పి తర్వాత ఆయా పార్టీలకే కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవుల లేకపోతే మరల బీ.సి.లు గుర్తుకు రావడం పరిపాటిగా మారిందన్నారు. బీ.సి.లు వెనుకబడి ఉండటానికి ఇలాంటి నేతల స్వప్రయోజన ఆలోచనలే కారణ మన్నారు. అగ్రకులాలు, ఆయా పార్టీలు విదిల్చిన పదవులు అనుభవిస్తున్నంత కాలం బీ.సి.లు వెనుకబడిన వారిగానే మిగులుతారన్నారు. బి.సి.ల సమస్యలు, బాధలను ఏమాత్రం పట్టించుకోకపోవడం విచారకర మన్నారు. ఆయా పార్టీలు తీసుకునే బీ.సి. వ్యతిరేక బిల్లులను సమర్థిస్తూ బీ.సీ.ల వెనుకబాటుకు కారణంగా వారు నిలుస్తున్నారన్నారు. సీటు కోసం కొన్ని కోట్ల రూపాయల లంచం ఇవ్వ డానికి సిద్ధపడుతున్నారే కానీ రాజ్యా ధికారం దిశగా కార్యాచరణ రూపొందిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదొక ఐదేళ్ళ కాంట్రాక్ట్ రాజకీయ వ్యాపారం తంతులా మారిందన్నారు. ఇలాంటి దుస్థితి నుండి ఆ తరహా బీ.సి. నాయకులు పునరాలోచన చేయ డం బీ.సి. ప్రజానీకానికి మంచిదని ఆయన పిలుపునిచ్చారు. జనాభాలో 50 శాతం పైగా వున్న బీ.సీ.లను, సోదర దళిత, ఆదివాసి, మైనార్టి ప్రజలను నమ్ముకుంటే బీ.సి. నాయ కులకు ఆత్మగౌరవం, రాజ్యాధికారం, సామాజిక న్యాయం లభిస్తుందనే విషయాన్ని నేటి బీ.సీ.ల నేతలు గుర్తించాలన్నారు. లేనిపక్షంలో ఆ బీ.సి. నాయకులు పదువులు ఊడిపోవడం, కొత్త పదవులు రాక, చరిత్రహీనులుగా మిగిలిపోవటం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్ రావు, ఉత్తరాంధ్ర పొలిటికల్ జే ఏ సి కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు , ఉత్తరాంధ్ర అధ్యక్షులు కర్రీ దనంజయ నాయుడు, విశాఖ అధ్యక్షులు పల్ల రమణ యాదవ్, గౌరవ అధ్యక్షులు కామన వెంకట సుబ్బారావు, కార్యదర్శి ప్రసాద్, బిజెపి ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస నాయుడు, బిసి ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి సంసద్ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వనాథ సాహిత్య పీఠము
(Regd. 326/2022)
రసమాధురి
(Regd. 292/2022)
సంయుక్త ఆధ్వర్యవములో
'అవధానసరస్వతి' 'కవి పంచానన'
శ్రీ పేరాల భరత శర్మ గారి 91వ జయంత్యుత్సవము
పేరాల వారి పురస్కార ప్రదానము మరియు
"ఒకడు విశ్వనాథ" (వ్యాస సంపుటి) పుస్తకావిష్కరణ సభ
పురస్కార గ్రహీత మరియు రచయిత
ఆచార్య శ్రీపొన్నపల్లి శ్రీరామారావు గారు

వేదిక : జిల్లా పౌర గ్రంథాలయం, (పబ్లిక్ లైబ్రరీ) ద్వారకానగర్, బి. వి. కె. కళాశాల ఎదురుగా, విశాఖపట్టణము
తేదీ : 02-02-2024, శుక్రవారం
సమయం : సాయంకాలం గం. 6.15 ని.లకు

అందరూ ఆహ్వానితులే
శ్రీ విశ్వనాథ సాహిత్య పీఠము
రసమాధురి
9849069795 / 9063801556

జయంత్యుత్సవము, పురస్కార ప్రదానము
మరియు
"ఒకడు విశ్వనాథ" (వ్యాస సంపుటి)
పుస్తకావిష్కరణ సభ
తేది : 02-02-2024 సమయం : సా. 6.15 ని.లకు

సభాధ్యక్షులు : డా॥ పేరి రవికుమార్ గారు
ముఖ్య అతిథి : ఆచార్య శ్రీ బేతవోలు రామబ్రహ్మంగారు
ఆత్మీయ అతిథి : డా॥ సూరపనేని విజయ కుమార్ గారు
పురస్కార గ్రహీత రచయిత : ఆచార్య శ్రీ పొన్నపల్లి శ్రీ రామారావుగారు
పుస్తక సమీక్షకులు : శ్రీ వృద్ధుల కళ్యాణరామారావు గారు
సభా నిర్వహణ : శ్రీమతి పేరాల హరిప్రియ వరలక్ష్మి

సాహిత్య మిత్రులందరికి శుభస్వాగతం

శ్రీమతి పేరాల హరిప్రియ
సంయుక్త కార్యదర్శి
శ్రీ విశ్వనాథ సాహిత్య పీఠము

శ్రీ పేరాల సీతారామ ప్రభు
వ్యవస్థాపక అధ్యక్షులు
రసమాధురి

# రక్తదానం చేసిన వెంటనే మీ శరీరంలో ఏం జరుగుతుంది.?




రక్తదానం చేయడం అనేది ఒకరి ప్రాణాన్ని కాపాడేందుకు మీరు చేయగలిగిన పని. రక్తదానం గొప్ప దానధర్మాలలో ఒకటి. నీ రక్తంతో మరొకరి ప్రాణాన్ని రక్షించడం పుణ్యకార్యం తప్ప మరొకటి కాదు. అందుకే ప్రభుత్వం మరియు సంస్థలు రక్తదానం చేసేలా ప్రజలను ప్రోత్సహిస్తాయి.

మీరు దానం చేసే రక్తం పదివేల మంది ప్రాణాలను కాపాడుతుంది. మీ రక్తదానం ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అందుకే రక్తదానాన్ని మహాదానం అంటారు. మరెక్కడా రక్తాన్ని కృత్రిమంగా ఉత్పత్తి చేయలేము, నేపథ్య రక్తంలో అంత విలువ ఉంది.

అయితే అందరూ రక్తదానం చేయలేరు. దీనికి వైద్యరంగంలో కొన్ని నియమాలున్నాయి. ఇప్పుడు మీరు రక్తదానం చేసిన వెంటనే మీ శరీరంలో ఏమి జరుగుతుంది. శరీరం నుండి రక్తం తీసుకున్న తర్వాత మీ శరీరం ఎలా ప్రవర్తిస్తుంది? అలాగే, రక్తదానం చేసే ముందు మీరు తప్పనిసరిగా తెలుసుకోవలసిన కొన్ని అంశాలను మేము ప్రస్తావించాము.

**ఎంత రక్తం దానం చేయవచ్చు?**

చాలా మందికి రక్తదానం చేయడం గురించి అపోహలు ఉన్నాయి మరియు చాలా ఆందోళన చెందుతారు, ఎందుకంటే ఇది గణనీయమైన బలహీనతకు దారితీస్తుందని మరియు వారికి సమస్యలను కలిగిస్తుందని వారు భావిస్తారు. కాబట్టి రక్తదానం చేసిన తర్వాత మీ శరీరానికి ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

ఒక వ్యక్తి రక్తదానం కోసం మూల్యాంకనం చేయబడిన తర్వాత మరియు ఫిట్‌గా పరిగణించబడిన తర్వాత, దాత శరీరం నుండి ఒక పింట్ రక్తాన్ని (సుమారు 450 ml) దానం చేయవచ్చు. ఒక వైద్యుడు లేదా బ్లడ్ బ్యాంక్ ఒక వ్యక్తి నుండి ఇంత రక్తాన్ని స్వీకరిస్తుంది. ఇంతకంటే ఎక్కువ రక్తదానం చేయండి.

సాధారణంగా మన శరీరంలో దాదాపు 4 నుంచి 5 లీటర్ల రక్తం ఉంటుంది. రక్తం యొక్క కావలసిన మొత్తాన్ని తొలగించిన తర్వాత, కొంతమంది రోగులలో మైకము కలిగించే రక్త పరిమాణంలో తక్షణమే తగ్గుదల ఉంది. ద్రవాన్ని భర్తీ చేయడం ద్వారా మన శరీరం రక్త పరిమాణం తగ్గడాన్ని సర్దుబాటు చేస్తుంది. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి.

రక్తంలో మిగిలిన భాగాలు కొన్ని రోజుల్లో శరీరంలో భర్తీ చేయబడతాయి. శరీరంలో ఇనుము నిల్వతో హిమోగ్లోబిన్ క్రమంగా పునరుద్ధరించబడుతుంది. రక్తదానానికి అర్హులుగా పరిగణించబడే ఆరోగ్యవంతమైన వ్యక్తి సాధారణంగా నష్టాలను భర్తీ చేయడానికి తగినంత ఇనుము నిల్వలను కలిగి ఉంటారు. దాతలలో మొత్తం హిమోగ్లోబిన్ స్థాయిలు మంచివి కాబట్టి, చాలా మంది రోగులు హిమోగ్లోబిన్‌కు సంబంధించిన ఎలాంటి లక్షణాలను అనుభవించరు.

రక్తదానం చేసిన తర్వాత అత్యంత సాధారణ లక్షణం తేలికపాటి మైకము, ఇది సుమారు 2% మందిలో సంభవిస్తుంది. ఇది సాధారణంగా దానం చేసిన నిమిషాల్లోనే జరుగుతుంది మరియు అందుకే రక్తదానం చేసిన తర్వాత 15 నిమిషాల బెడ్ రెస్ట్ తీసుకోవడం మంచిది. ఇలా జరగకుండా ఉండాలంటే రక్తదానం చేసే ముందు నీరు త్రాగడం మంచిది మరియు పండ్ల రసం, పండు, సరైన ఆహారం ఇచ్చిన తర్వాత.

రక్తదానం చేసిన తర్వాత 24 గంటల పాటు కఠినమైన శారీరక శ్రమలు మరియు బరువులు ఎత్తకుండా ఉండేందుకు సాధారణంగా సిఫార్సు చేయబడింది. రక్తదానం చేసిన ఒక వారం తర్వాత సుమారు 3000 మంది దాతలు అధ్యయనం చేశారు. సాధారణ లక్షణాలు మైకము, వాంతులు, అలసట, తలనొప్పి. అలాగే చాలా మంది రోగు లలో రక్తదానం చేసిన 24 గంటల కంటే తక్కువ వ్యవధి లోనే లక్షణాలు ఉంటాయి. 1% మంది రోగులలో కొన్ని తేలికపాటి లక్షణాలు సుమారు 3 రోజుల వరకు ఉంటాయి.

దీని ఆధారంగా, రక్తదానం చేసిన ఒక రోజు తర్వాత, సులభంగా వ్యాయామం ప్రారంభించవచ్చు. సంక్షిప్తంగా, రక్తదానం చేసిన తర్వాత బలహీనత లేదా అలసట గురించి చింతించకండి. ప్రతి వ్యక్తి రక్తదానం చేసే ముందు వారి హిమోగ్లోబిన్ స్థాయితో సహా ఫిట్‌నెస్ కోసం తనిఖీ చేస్తారు. అలాగే అతని శరీర బరువు కూడా రక్తదానానికి ముఖ్యమైన అంశం.

# ఈ అలవాట్లు ఉంటే కార్టిసాల్ లెవల్స్ పెరిగి, స్ట్రెస్ లెవల్స్ పెరిగిపోతాయ్..!



కార్టిసాల్ .. ఇది ఒత్తిడి హార్మోన్. అడ్రినాలిన్ గ్రంథులు ఉత్పత్తి చేసే కార్టిసాల్ ఒత్తిడి స్థాయిలను నియంత్రిస్తుంది. శరీరంలో కార్టిసాల్ లెవల్స్ పెరిగితే.. మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కార్టిసాల్ లెవల్స్ పెరగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తీవ్రం అవుతాయి. కాల్టిసాల్ లెవల్స్ దీర్ఘకాలం పాటు ఎక్కువ స్థాయిలో ఉంటే.. ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో కాల్టిసాల్ స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

**నిద్రలేమి..**

నిద్రలేమి కారణంగా శరీరంలో కార్టిసాల్ లెవల్స్ పెరుగుతాయని నిపుణులు అంటున్నారు. ప్రశాంతమైన నిద్రలేకపోతే.. శరీర ఒత్తిడి ప్రతిస్పందన వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుంది. దీని కారణంగా కార్టిసాల్ స్థాయిలు ఎక్కువగా ఏర్పడతాయి. కాల్టిసాల్ లెవల్స్‌ను తగ్గించడానికి.. రోజూ కనీసం 7 నుంచి 9 గంటల పాటు ప్రశాంతంగా నిద్రపోవాలి.

**దీర్ఘకాలిక ఒత్తిడి..**

ఒత్తిడి ఎక్కువగా ఉండే.. శరీరంలో కార్టిసాల్ లెవల్స్ ఎక్కువగా విడుదల అవుతాయి. అంతేకాదు, వివిధ శరీర వ్యవస్థలపై హానికరమైన ప్రభావాలను చూపే హార్మోన్‌ల స్థిరమైన పెరుగుదలకు దారితీస్తుంది.

ఈ రోజుల్లో జంక్ ఫుడ్‌కు చాలా మంది అలవాటు పడిపోయారు. ప్రాసెస్ చేసిన చక్కెరలు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారం శరీరంపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది శరీరంలో కార్టిసాల్ స్థాయిలను పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి.. చెడు ఆహార అలవాట్లకు దూరంగా ఉండాలని అంటున్నారు.

**కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే..**

కాఫీ, టీ వంటి కెఫిన్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకుంటే.. కార్టిసాల్ లెవల్స్ విడుదలను ప్రేరేపిస్తాయి. ఇది ఒత్తిడి హార్మోన్ పెరుగుదలకు దారితీస్తుంది. కాఫీ, టీ వంటి కెఫిన్ డ్రింక్స్ మితంగానే తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

**నిశ్చల జీవనశైలి..**

శారీరక శ్రమ లేకపోవడం వల్ల శరీరంలో కార్టిసాల్ సమతుల్యత దెబ్బతింటుంది. రెగ్యులర్ వర్క్అవుట్స్.. కార్టిసాల్ స్థాయిలను నియంత్రించడానికి, ఒత్తిడి ప్రభావాన్ని ఎదుర్కోవటానికి సహాయపడుతుంది.

**డిజిటల్ స్క్రీన్స్ ఎక్కువగా వాడితే..**

ఈ రోజుల్లో డిజిటల్ స్క్రీన్ల వాడకం ఎక్కువైంది. డిజిటల్ స్ట్రీన్ వాడకం ఎక్కువగా ఉంటే.. నిద్రపై, స్లీప్ క్యాలిటీపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నిద్రలేమి కార్టిసాల్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది.

# డయాబెటిక్ ఫుట్ అంటే ఏంటి?



కొన్ని సార్లు పాదాలను చూసి కూడా మన ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. ఇండియాలోని జానాభాలో వచ్చే సమస్యల్లో షుగర్ కూడా ఒకటి. పాదాలు షుగర్ తీవ్రత గురించి చెబుతాయి. ఇండియాలో 18 ఏళ్ళు పైబడిన 77 మిలియన్ల మందికి టైప్ 2 డయాబెటిస్ ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. కణాల్లో ఇన్సులిన్ నిరోధకత ప్రారంభమైనప్పుడే ఇది ప్రారంభమవుతుంది. ఊబకాయం, జీవనశైలి వంటి అనేక అంశాలను నియంత్రించడం ద్వారా టైప్ 2 డయాబెటిస్‌ని నియంత్రించొచ్చు. షుగర్ తీవ్రమైందని మన పాదాలు చెబుతాయి. దీని గురించి బెంగళూరులోని రామకృష్ణ హాస్పిటల్‌లోని మినిమల్లీ ఇన్వాసిస్ ప్రాక్టాలజీ విభాగం జనరల్ లాపరోస్కోపిక్ సర్జన్, ఎండోస్కోపిస్ట్ డాక్టర్ రాజీవ్ ప్రేమనాథ్ చెబుతున్నారు.

**రక్తంలో షుగర్..** పాదాలు తరచుగా తిమ్మిరి ఉంటే షుగర్ లక్షణం అని చెప్పొచ్చు. ఎందుకంటే, రక్తంలో షుగర్ పెరిగినప్పుడు అది నరాలపై ప్రభావం చూపుతుంది. మరో లక్షణం ఏంటంటే కాళ్ళపై గాయం నయం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఈ లక్షణాలు శరీరంలో మధుమేహం ఉన్నందుకు లక్షణాలు. దీని గురించి త్వరగా డాక్టర్ సలహా తీసుకోవాలి. దీంతోపాటు కండరాల బలహీనత, నొప్పి ఇవన్నీ మధుమేహం వల్ల వచ్చే నరాల సమస్య అని చెప్పొచ్చు.

**పెరిఫెరల్ ఆర్టరీ సమస్య..** పెరిఫెరల్ ఆర్టరీ సమస్య అనేది పాదాలకు రక్త ప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల వచ్చే సమస్య. షుగర్ పాదాలను ఎఫెక్ట్ చేసే సమస్య. ఇది పాదాలకు రక్త ప్రసరణని అడ్డుకుంటుంది. దీని వల్ల పాదాలు చల్లగా ఉంటాయి. పాదాలు చల్లగా, జలదరించినట్లు అనిపిస్తుంది. రక్తప్రవాహాన్ని తగ్గితే కనిపించే లక్షణాలు. చర్మ రంగు కూడా మారుతుంది.

**గోర్లు..** కాలి గోళ్ళలో మార్పు కూడా షుగర్ లక్షణం. ఈ కారణాల వల్ల గోళ్ళు పగుళ్ళు వస్తాయి. గోర్లు రంగు మారడం, ముదురు రంగు పెరగడం వంటి డయాబెటిస్ సంకేతాలు. మధుమేహం కూడా గోళ్ళపై ఫంగల్ ఇన్ఫెక్షన్స్‌కి కారణమవుతుంది. ఇతతర కారణాల వల్ల గోళ్ళపై ఏదైనా రంగు మారడం, గట్టిపడడం జరుగుతుంది. అదే విధంగా, షుగర్ ఉన్నవారికి ఇమ్యూనిటీ తగ్గుతుంది.

**గాయాలు..** షుగర్ తగ్గించేందుకు హెల్దీ డైట్ ముఖ్యం. మధుమేహం వల్ల వచ్చే డయాబెటిక్ ఫుట్‌ని నివారించడం చాలా ముఖ్యం. సరైన వర్కౌట్ అవసరం. డయాబెటిక్ ఫుట్ ఉన్నవారు పాదాలకి సరిగ్గా ఉండే కంఫర్ట్‌గా ఉండే షూ వేసుకోవాలి. చిన్న గాయాలు కూడా పెద్దగా అవుతాయి. ఇన్ఫెక్షన్స్ రాకుండా పాదాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇమ్యూనిటీ పెంచే జాగ్రత్తలు తీసుకోవాలి.

# ఈ నీటిని తాగితే విటమిన్ డి అందుతుందట..



శరీర పనితీరుకి విటమిన్ డి అవసరం. కాల్షియం బాడీకి చేరాలన్నా, ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండాలన్నా మనకి విటమిన్ డి అవసరం. ఈ విటమిన్ మనకి ఎండ కారణంగానే మనకి అందుతుంది. అయితే, ప్రతిసారి ఎండలో ఉండడం, బయటికి వెళ్లడం, సరిపడా ఎండ రావడం వంటివి జరుగవు. అలాంటప్పుడు ఏం చేయాలో చూద్దాం.

**డెయిరీ ప్రోడక్ట్స్..** అదే విధంగా ఆవుపాలు, బాదం పాలు, డెయిర్ ప్రోడక్ట్స్ కూడా విటమిన్ డికి మంచి సోర్స్. వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే విటమిన్ డి అందుతుంది. అందులో కాల్షియం సరైన మోతాదులో ఉంటుంది. అయితే, పంచదార కలపకుండా తాగితే మంచిది. దీని వల్ల శరీరానికి ప్రోటీన్ అందుతుంది. మెరుగైన కండరాల బలానికి ఇది చాలా మంచిది.

**గుడ్డు పచ్చ సొన..** చాలా మంది గుడ్లు తినడనికి పెద్దగా ఇష్టపడరు. దీని వల్ల బరువు పెరుగుతారని అనుకుంటారు. అయితతే, ఈ గుడ్డులోని పచ్చసొనలో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. పిల్లలైనా, పెద్దలైనా ఈ గుడ్డు తినడం మంచిది. దీనిని ఉడకబెట్టి తినాలి. ఆమ్లెట్ చేస్తే ఆలివ్ ఆయిల్ వాడండి. అయితే, గుడ్లు 9 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఉడకొద్దు. అప్పుడే గుడ్లలోని పోషకాలు అలా ఉంటాయి.

**పుట్టగొడుగులు..** గుడ్లు, పాలలానే పుట్టగొడుగులు శరీరానికి విటమిన్ డి అందిస్తుంది. ముందుగా నీళ్ళని వేడి చేసి పుట్టగొడుగులని క్లీన్ చేసి తర్వాతే వాటిని నీటిలో నానబెట్టి ఉడికించి వండితే విటమిన్ డి అందుతుంది. కాబట్టి, వీటిని మీరు కూరలా చేసి తినొచ్చు. సలాడ్‌లో యాడ్ చేయొచ్చు. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి ఇమ్యూనిటీని పెంచుతాయి.

**సార్డినెస్..** సార్డినెస్ అని పిలిచే చేపల్లో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉన్నాయి. సార్డినెస్‌లో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల విటమిన్ డి అందుతుంది.

**వేడి నీరు..** వేడి నీరు తాగడం వల్ల విటమిన్ డి అందుతుంది. అయితే, అది మనం గ్యాస్, మంటపై వేడి చేయడం కాదు. ఓ గ్లాసు, ఓ గాజు బాటిల్‌లో నీరు నింపి ఎండలో 8 గంటల పాటు ఎండలోనే ఉంచాలి. ఈ నీటిని తాగడం వల్ల బాడీకి విటమిన్ డి అందుతుంది. ప్లాస్టిక్ బాటిల్ వాడొద్దు. ఈ నీటిలో యాంటీ ఫంగల్ ప్రాపర్టీ, యాంటీ బ్యాక్టీరియల్ ప్రాపర్టీ అందుతాయి. ఆయుర్వేదం ప్రకారం ఈ నీటిని తాగితే అజీర్ణం తగ్గి గుండెల్లో మంట నుండి రిలీఫ్ అంది కడుపు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

# రోజూ 2 బొప్పాయి ముక్కలు తింటే ఈ సమస్యలన్నీ దూరం



బొప్పాయి పండు అంటే చాలా మందికి ఇష్టం. ఇందులో ఎక్కువగా విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా శరీరంలో మంచి మార్పులని తీసుకొస్తుంది. రోజూ తింటే ఆరోగ్యానికి చాలా మంచిది.

**జీర్ణ సమస్యలు..** రోజూ ఈ పండుని తీసుకోవచ్చు. ఈ పండులో పైపాన్ ఎంజైమ్ ఉంటుంది. దీని వల్ల అజీర్ణ సమస్యలు, ఊబకాయం వంటి సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా రోజూ పరగడపున 2 బొప్పాయి ముక్కలు తీసుకుంటే చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**మలబద్ధకం..**

బొప్పాయి పండుని రెగ్యులర్‌గా తింటే మలబద్ధకం దూరమవుతుంది. కొందరికి భోజనం చేశాక ఆకలి వేస్తుంది. స్నాక్స్ తినే టైమ్‌లో తినొచ్చు. బొప్పాయిని ఖాళీ కడుపుతో తింటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అజీర్ణం, అపానవాయువు, మలబద్ధకం, తాపజనక ప్రేగు వ్యాధులు దూరమవుతాయి.

**శరీరంలో మంట..** శరీరంలో అనేక సమస్యలకి దీర్ఘకాలిక మంట కారణం. ఇందుకోసం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఫుడ్స్ తీసుకోవాలి. అందుకే కెరోటినాయిడ్స్ ఎక్కువగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకుంటే మంచిది. బొప్పాయి రెగ్యులర్‌గా తీసుకుంటే శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది.

**గుండె ఆరోగ్యం..** బొప్పాయి పండులో విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ పుష్కలంగా ఉంది. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మంచిది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ గుండె ఆరోగ్యాన్ని కాపాడి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**క్యాన్సర్ నివారణిగా..** బొప్పాయిలో క్యాన్సర్ నిరోధక గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి ఆడవారిలో బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా చేస్తుంది.

# కరోనాలా వ్యాపిస్తున్న మతిమరుపు..! కొత్త పరిశోధనలో షాకింగ్ విషయాలు ..?



అల్జీమర్స్ వ్యాధికి సంబంధించిన షాకింగ్ నిజాలను ఓ అధ్యయనం వెల్లడిస్తోంది. అల్జీమర్స్ వ్యాధి గురించి తాజా అధ్యయనం ఆశ్చర్యకరమైన వాస్తవాలను వెల్లడించింది. నేచర్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, అల్జీమర్స్ వ్యాధి ప్రమాదం కారణంగా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది. ఇది వైరస్, బ్యాక్టీరియా మాదిరి గాలిలో వ్యాపించదు.. కానీ కొన్ని పరిస్థితులలో సోకవచ్చునని పరిశోధకులు వెల్లడించారు. కొంతమంది రోగులకు అవయవ దాతల పిట్యూటరీ గ్రంధి నుండి సేకరించిన హ్యూమన్ గ్రోత్ హార్మోన్ ఇవ్వబడింది. ఆ హార్మోన్ కలుషితమైంది. దీని కారణంగా కొంతమంది రోగులు తరువాత అల్జీమర్స్ వ్యాధిని అభివృద్ధి చేశారు.

అల్జీమర్స్ వ్యాధి గాలిలో వ్యాపించదని మేము చెప్పడం లేదు.. ఇది వైరల్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ లాగా వ్యాపించదు" అని అధ్యయనంలో యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లోని ప్రొఫెసర్ జాన్ కాలింగ్ చెప్పారు. ఈ విత్తనాలను కలిగి ఉన్న మానవ కణజాలంతో ప్రజలు అనుకోకుండా టీకాలు వేసినప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది.

అల్జీమర్స్ బీజం కలిగి ఉన్న మానవ కణజాలం ద్వారా ఇది సంక్రమిస్తుందని చెప్పారు. అయితే, ఈ పరిస్థితి చాలా అరుదు అని చెప్పారు. కలుషితమైన హార్మోన్లు ఇచ్చిన రోగులు వారి మెదడులో అమిలాయిడ్-బీటా అనే ప్రోటీన్ నిక్షేపాలను అభివృద్ధి చేస్తారు. ఇది అల్జీమర్స్ వ్యాధి లక్షణం.

**అల్జీమర్స్ వ్యాధి అంటే ఏమిటి?**

ఈ వ్యాధి చిత్తవైకల్యానికి అత్యంత సాధారణ కారణం. ఇది మెదడులో ప్రోటీన్ల అసాధారణంగా చేరడం, ఫలకాలు, చిక్కులు ఏర్పడటానికి దారితీస్తుంది. ఈ వ్యాధి పెరుగుతున్న కొద్దీ, వ్యక్తి తన జ్ఞాపకశక్తిని కోల్పోవడం ప్రారంభిస్తాడు. రోజువారీ కార్యకలాపాలలో సమస్యలను ఎదుర్కొంటాడు.

**అల్జీమర్స్ చికిత్స**

అల్జీమర్స్ క్రమంగా రోజువారీ కార్యకలాపాలను నిర్వహించే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. ప్రస్తుతానికి, ఈ వ్యాధికి చికిత్స లేదు.

## బ్రెడ్ ఫ్రూట్ కూర పనసను తింటే కలిగే ఔషధీయ ప్రయోజనాలు



చూసేందుకు చిన్నసైజు పనసకాయలా వుంటుంది బ్రెడ్ ఫ్రూట్. ఈ పండును కూర పనస అని కూడా పిలుస్తుంటారు. ఈ పండును తింటుంటే పలు ఆరోగ్య ప్రయోజనాలు ఒనగూరుతాయి. అవేమిటో తెలుసుకుందాము.

బ్రెడ్ ఫ్రూట్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది.

ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల బ్రెడ్ ఫ్రూట్ శరీరానికి శక్తిని ఇస్తుంది.

ఈ పండులో ఒమేగా, కొవ్వు ఆమ్లాలున్న కారణంగా చర్మం, జుట్టుకు మేలు చేస్తుంది.

బ్రెడ్ ఫ్రూట్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

ఊబకాయంతో బాధపడేవారికి బ్రెడ్ ఫ్రూట్ మంచి ఎంపిక.

బ్రెడ్ ఫ్రూట్ జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటుంది.

రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో బ్రెడ్ ఫ్రూట్ దోహదపడుతుంది.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న ఈస్టుకోస్టు జి.ఎమ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం ఈస్ట్ కోస్ట్ రైల్వే భువనేశ్వర్ జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ముందుగా కప్పస్తం ఆలింగనము తదుపరి స్వామి వారి దర్శనము, వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి భ్రమరాంబ పర్యవేక్షణ అధికారి రమణ స్వామి వారికి స్వామి వారి పటము ప్రసాదాలను అందజేశారు.

## పూర్తి ఆధారాలతోనే ఓట్ల తొలగింపు జరుగుతుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఖచ్చితమైన పూర్తి ఆధారాలు ఉన్నట యితేనే ఓట్ల తొలగింపు జరుగుతుం దని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి తెలిపారు. కలెక్టరేట్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఓట్ల తొలగింపు లేదా నమోదు చేసేందుకు తగిన ఆధారాలు ఉండాలన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు 99.99 శాతం పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన చేర్పులు, అభ్యంతరాలు 23 531 రాగా వాటిలో 13 415 ఆమోదించి 1230 తిరస్కరించడం జరిగిందన్నారు మిగిలిన 88 86 అర్జీలలో 70 87 వివిధ దశల్లో ఉండగా 17 52 పరిశీలించవలసి ఉందన్నారు. ప్రస్తుతం ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో బి శ్రీనివాసరావు (టిడిపి) కే హరినాథ్ బాబు (ఆమ్ ఆద్మీ) పి నాగేశ్వరరావు (బిజెపి) ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్ ఏ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో మెడికల్ కేంప్




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జాతీయ భద్రతా మాసోత్సవాలలో భాగంగా పాడేరు జీప్ స్టాండ్ వద్ద రవాణా శాఖ ఆద్వర్యంలో డ్రైవర్ల కోసం ప్రత్యేక మెడికల్ కేంప్ నిర్వహించారు. ఈ మెడికల్ కేంప్ లో సుమారు 60 మంది వాహన డ్రైవర్లు పాల్గొని కంటి చికిత్సలు, ఇతర చికత్సలు పొందారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖాధికారి లీలా ప్రసాద్ మాట్లాడుతూ, డ్రైవర్లు ఆరోగ్య విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా దృష్టి లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని తగు చికిత్సలు పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సహాయ మోటారు వాహన ఇన్స్పెక్టర్ వాసు, డా. బి. శ్రీకాంత్ పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు,కీర్తిశేషులు ద్రోణంరాజు శ్రీనివాస్ 63 జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,కీర్తిశేషులు ద్రోణంరాజు శ్రీనివాస్ 63 జయంతి సందర్భంగా స్వామి వివేకానంద స్వచంద సేవ సంస్థలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న విశాఖ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్.

ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ద్రోణంరాజు కుటుంబంతో ఎంతో అనుబంధం ఉంది అని ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ద్రోణంరాజు కుటుంబం ఒక విశ్వవిద్యాలయం అని ఎందరో నాయకులకు పుట్టినిల్లు ద్రోణంరాజు కుటుంబం అని పదవుల వలన వ్యక్తికి గౌరవం కాదు..,వ్యక్తుల వలన పదవులకు గౌరవం రావాలనే గొప్ప వ్యక్తి ద్రోణంరాజు శ్రీనివాస్ అని ఆయన ఈరోజు మన మధ్య లేకపోవడం విశాఖపట్నం కి తీరని లోటు అని అన్నారు.

## జీవీఎంసీ 81వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ రిజిస్ట్రేషన్లు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 81వ వార్డు లో బుధవారం అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కార్యదర్శి మళ్ళ గణేష్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని చదరం నూకయ్య వీధి , సంతోషిమాత గుడి రోడ్డు ఏరియాలో ఇంటింట ప్రచారాన్ని నిర్వహించి చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు షూరిటీ...భవిష్యత్తు గ్యారంటీ హామీలను మహిళలకు గణేష్ వివరిం చారు. మినీ మేనిఫెస్టో ప్రకటించిన తల్లికి వందనం చదువుకున్న పిల్లలకు 15,000 వేలు ,ఆడబిడ్డ నిధి 18 సం వత్సరాలు నిండిన ఆడపిల్లలకు నెలకు 1500 వందలు ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా,మహిళలకు ఆర్టీసీ బస్సులో జిల్లాలో అన్ని ప్రాంతాలకు ఉచితంగా ప్రయాణం చేయడానికి, రైతులకు ప్రతి ఏటా 20,000 ఆర్థిక సహాయం బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ అనే ఆరు గ్యారెంటీ ల మీద కుటుంబ సభ్యులలో ఈ పథకాలు వర్తించే వారందరికీ కూడా తెలుగుదేశం పార్టీ తరఫున గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి మళ్ళ గణేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీలా రమణారావు,మళ్ళ రామకృష్ణ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో తీవ్రమైన కరువు నెలకొని ఉంది దీని కారణంగా కూలీలకు చేయడానికి పనులు లేక పస్తులతో జీవిస్తున్నారు ఈరోజు నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలో జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కన్వీనర్ ఎం.రాజేష్ లు మాట్లాడుతూ వెంటనే అధికారులు స్పందించి, కూలీలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మండలం మొత్తం అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాలని కోరారు ఈకార్యక్రమంలో గునిపూడి మాజీ సర్పంచ్ మాసా జోగారావు, వాతాడ అప్పారావు, మాసా యేసుబాబు,పల్లా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులపై వివక్షిత,చిన్నచూపు తగదు




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో యలమంచిలి ఎం.పి.డి.ఓ .కార్యాలయంలో "స్టిగ్మా రిడక్షన్ యాక్టివిటిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపిపి బోదెపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింక్ వర్క్ ర్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడుతూ పి.ఎల్.హెచ్. వి సంబంధించిన 2017 యాక్ట్ గురించి వివరిస్తూ గ్రామాలలో ఉన్న హెచ్.ఐ.వి వ్యాధి గ్రస్థులును ఆదరిస్తు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా హెచ్.ఐ. వి వ్యాధి గ్రస్థుల పట్ల వివిక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ పథకాల్లో వారికి అవకాశాలు కల్పించాలని తెలియజేశారు.అనంతరం ఎం.పి.పి. బోదెపు గోవింద్ మాట్లాడుతూ లింక్ వర్కర్స్ స్కి మ్ ద్వారా గ్రామాలలో నిర్విహిస్తున్న కార్యక్రమాలు గ్రామస్థులు వినియోగించుకోవాలని అదే విధంగా పి.ఎల్.హెచ్.వి స్ అందరూ కూడా దైర్యంగా ఉంటూ క్రమం తప్పకుండా మందులు వాడుకొని జీవిత కాలాన్ని పెంచుకోవొచ్చని తెలియజేశారు. ఎం.పి.డి.ఓ కె. అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రామాలలో లింక్ వర్కర్ స్కీమ్ అనేక మంచి మంచి కార్యకమాలనునిర్వహిస్తున్నారన్నారు. అనం తరం 50 మంది వ్యాధి గ్రస్థులకు పౌష్టికా హారంపంపిణీ చేశారు. ఏ.ఎస్.ఐ. సిహెచ్ త్రినాద్ రావు, యలమంచిలి సి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ వేదవ్యాస్, ఐ.సీ.టీ. కౌన్సెలర్ ఎస్.కె. హసన్ బేగం, లింక్ వర్కర్ స్కీమ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలిపిన జనసేనపార్టీ నాయకులు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పేదరిక నిర్మూలన సెర్ప్ ఇందిరా క్రాంతి పథకం ద్వారా ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరుస్తూ ఈ రోజు గ్రామీణ ప్రాంత మహిళలకు ఎంతో సేవలు అందిస్తున్న ఉద్యోగుల డిమాండ్లు న్యాయబద్ధమైనది వైసీపీ ప్రభుత్వంలో అన్ని శాఖాల ఉద్యోగులు నిరహార దీక్షాలు, ర్యాలీలు, ధర్నాలు పేరున ఇవాళ రోడ్డెక్కుతున్నారు. కారణం ఇవాళ రాష్ట్రానికి చేతగాని ముఖ్యమంత్రి కారణం వైసీపీ పాలనలో అనేక వర్గాల ప్రజలు అనేక శాఖల ఉద్యోగులు వారి ఉద్యోగ భద్రతకు భరోసాలేదు ముఖ్యమంత్రి గారు జగన్మోహన్ రెడ్డి గారు అధికారం కాపాడుకోవడానికి అనేకమైన కుళ్ల కుతంత్రాలు రాజకీయాలు చేయడమే తప్పితే ప్రజల కోసం నిత్యం శ్రమించే ఉద్యోగుల భద్రత వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఏమాత్రం ఆలోచన చేసిన దాఖలాలు లేవు ఏదైనా అనుకుంటే ఉద్యోగులపై రకరకాల చట్టాలు ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేయడం వైసీపీ ప్రభుత్వం నిరంకుశ విధానానికి నిదర్శనం.అందుకే మేము జనసేన తరుపున సెర్ప్ ఉద్యోగులకు వారి ఉద్యమానికి బేషరతుగా మద్దతు తెలుపుతున్నామన్నారు.వారి న్యాయమైన డిమాండ్లను కచ్చితంగా నెరవేర్చేందుకు ప్రభుత్వం అంగీకరించాలి సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. జనసేనపార్టీ నాయకులు సుర్ల సుమన్,మజ్జి సత్యనారాయణ, ముదిలి సుబ్బారావు,తదితర జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన ప్రెస్ సెక్రటరీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రెస్ అకాడమి కార్యదర్శి ఎం. భాలగంగాధర్ తిలక్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ శర్మ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ప్రెస్ అకాడమి కార్యదర్శిని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేసి అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించారు. ప్రెస్ అకాడమి కార్యదర్శితో పాటు ఎస్. రశూల్, పి దివాకర్ రెడ్డి, ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జేసి గా భావన వశిష్ట



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా భావన వశిష్ట భాద్యతలు స్వీకరించారు. భావన జేసిగా జిల్లాకు రాకముందు గ్రామ, వార్డు సచివాలయ శాఖ అదనపు సంచాలకులుగా పని చేసారు. 2019 బ్యాచ్ కు చెందిన భావన వశిష్ట సహాయ కలెక్టర్ గా కృష్ణా జిల్లాలో శిక్షణ పొందిన అనంతరం పార్వతీపురం సబ్ కలెక్టర్ గా పని చేసారు. తదుపరి గ్రామ, వార్డు సచివాలయ శాఖకు బదిలీ పై వెళ్ళిన ఆమె ఇటీవల జరిగిన బదిలీలలో ప్రస్తుత జేసి కార్తిక్ స్థానంలో నూతన జేసి గా బదిలీపై జాయిన్ అయ్యారు.

## అంతర్జాతీయ దౌత్యం ద్వారా దేశ నిర్మాణంలో భారత నౌకాదళం పాత్ర- మైలాన్-2024

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ దౌత్యం ద్వారా దేశ నిర్మాణంలో భారత నౌకాదళం పాత్ర - మైలాన్-2024 1. సముద్రం, ఒక ముఖ్యమైన ప్రపంచ ఉమ్మడి ప్రాంతం, యుగాలుగా ఖండాలను అనుసంధానం చేయడంలో సహాయపడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నౌకాదళాలు సంబంధిత దేశం యొక్క అంతర్జాతీయ దౌత్య ప్రయత్నాలకు ముందుకు రాయబారులుగా ఉన్నాయి. భారత ఉపఖండం యొక్క వ్యూహాత్మక స్థానం వాణిజ్యం మరియు అంతర్జాతీయ సంబంధాలకు కేంద్ర బిందువుగా మారింది, దీని ద్వారా సంస్కృతులు, వనరులు, ఆస్తులు మరియు ఆలోచనల స్థిరమైన మార్పిడి జరిగింది. ఈ విధంగా, ఇతర దేశాలతో సైనికంగా మరియు దౌత్యపరంగా అంతర్జాతీయ సంబంధాలను కొనసాగించడానికి భారత నావికాదళం భారతదేశం యొక్క తప్పుపట్టలేని శక్తిగా ఉద్భవించింది. ఈ విషయంలో, భారత నావికాదళం చేపడుతున్న వివిధ కార్యకలాపాలలో (మానవతా సహాయం మరియు విపత్తు సహాయ కార్యకలాపాలు, స్నేహపూర్వక దేశాల సందర్శనలు, సైనిక సహాయం మొదలైనవి), మిలాన్ వ్యాయామం భారత నౌకాదళం యొక్క ప్రధాన కార్యక్రమాలలో ఒకటి. సామరస్యం, ఐక్యత మరియు ఐక్యత. ఈ వ్యాయామం భారతదేశం యొక్క అంతర్జాతీయ దౌత్య ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది, అవి 'యాక్ట్ ఈస్ట్ పాలసీ' మరియు 'ప్రాంతంలో అందరికీ భద్రత మరియు వృద్ధి (సాగర్)'.

మిలన్, అంటే 'సమావేశం' లేదా 'సమావేశం', 1995లో ద్వైవార్షిక బహుళజాతి ఈవెంట్‌గా ప్రారంభించబడింది, ఇది



అండమాన్ మరియు నికోబార్ కమాండ్ ఆధ్వర్యంలో 10వ ఎడిషన్ వరకు మరియు తరువాత 11వ ఎడిషన్‌లో అభివృద్ధి చెందింది. అలాగే విశాఖపట్నంకు మార్చబడింది. మైలాన్ 24 ఈ వ్యాయామం యొక్క పన్నెండవ ఎడిషన్ మరియు 19-27 ఫిబ్రవరి 24 వరకు విశాఖపట్నంలో నిర్వహించబడుతుంది. 50కి పైగా స్నేహపూర్వక నౌకాదళాలు ఆహ్వానించబడిన మిలాన్ 24 అతిపెద్ద భాగస్వామ్యమని భావిస్తున్నారు. మైలాన్ 24 వ్యాయామం రెండు దశలను కలిగి ఉంటుంది - 'పోర్ట్ ఫేజ్' మరియు 'సీ ఫేజ్'. పోర్ట్ దశలో అంతర్జాతీయ మారిటైమ్ సింపోజియం, ఆర్ బీచ్‌లో ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, మారిటైమ్ టెక్నాలజీ ఎగ్జిబిషన్, సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్, యంగ్ ఎగ్జిక్యూటివ్స్ మీట్ మరియు పాల్గొనే దేశాల మధ్య సాంస్కృతిక మరియు వ్యాపార భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో వివిధ క్రీడా కార్యక్రమాలు ఉంటాయి. సముద్ర దశలో, భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌకలు మరియు ఇతర విభాగాలతో పాటు స్నేహపూర్వక దేశాల నుండి విమానాలు మరియు నౌకలు పాల్గొంటాయి. ఇందులో పెద్ద ఎత్తున విన్యాసాలు, అధునాతన వైమానిక రక్షణ కార్యకలాపాలు, జలాంతర్గామి వ్యతిరేక వార్‌ఫేర్ మరియు ఆపరేటర్‌లు, నిర్వహణదారులు, ప్లానర్లు మరియు కార్యనిర్వాహకుల నైపుణ్యాలు, బాధ్యతలు మరియు సామర్థ్యాలను మెరుగుపరచడం మరియు మెరుగుపరచడం లక్ష్యంగా యాంటీ-సర్ఫేస్ ఆపరేషన్‌లు ఉంటాయి. ఇది నావికాదళాలకు ఉత్తమ అభ్యాసాలు మరియు విధానాలను పొందుపరచడానికి మరియు స్థాపించడానికి మరియు వృత్తిపరమైన పరస్పర చర్యల ద్వారా సముద్ర డొమైన్‌లో సైద్ధాంతిక అభ్యాసాన్ని ప్రారంభించే అవకాశాన్ని అందిస్తుంది.

3. మైలాన్ వ్యాయామం, 1995లో దాని నిరాడంబరమైన ప్రారంభం నుండి, నేడు ప్రపంచ వేదికపై ఒక మెగా ఈవెంట్‌గా ఎదిగింది మరియు భారతదేశం నేతృత్వంలోని జి20 'వసుధైవ కుటుంబం' యొక్క ప్రధాన సిద్ధాంతానికి అనుగుణంగా ఉంది. భారతదేశం-నేతృత్వంలోని వ్యాయామం సముద్రాలలో ప్రాంతీయ శాంతిని పెంపొందించడంతోపాటు సముద్ర సోదరభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక సముద్ర ఫ్రేమ్‌వర్క్‌ను గణనీయంగా పూర్తి చేస్తుంది. భారత నౌకాదళం ఈ ప్రాంతంలో 'ఉత్తమ భద్రతా భాగస్వామి'గా తనను తాను నిలబెట్టుకున్నందున, మిలన్ 24 అన్ని దేశాలను కలుపుకొని శాంతి ద్వారా పురోగతిని లక్ష్యంగా చేసుకుని భారతదేశం యొక్క నిరంతర దౌత్య ప్రయత్నాలను పునరుద్ఘాటిస్తుంది.

## ఊర చెరువును పరిశీలించి సర్వే చేయించిన గ్రామ పెద్దలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ ఊర చెరువును గురువారం గ్రామ పెద్దలు సహకారం తో రైతులు సమక్షంలో పరిశీలించి సర్వే చేయించారు. సర్వే చేయించి బౌండరీ లు ఫిక్స్ చేసి కొన్ని చానెల్స్ ద్వారా ఫార్మా కంపెనీ వ్యర్థ రసాయనాలు రాకుండా వుండుటకు ఊర చెరువు సరిహద్దులను మార్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఐసి సభ్యులు పైల శ్రీనివాసరావు , సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, వార్డు మెంబెర్ లు పైల హరీష్, గండి ఈశ్వరరావు, ఇరిగేషన్ ఏఈ రాం లక్ష్మణ్ , వీఆర్వో వెంకటేశ్వరరావు, వై.సి.పి నాయకులు పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు , సర్వెయ్యర్లు మణికంత, సాయి, చిరంజీవి, ఊర చెరువు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎసివైపి సలహా సంఘ సభ్యుడిగా ధర్మతేజ



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా యువజన కేంద్ర సలహా సంఘ సభ్యుడిగా రాంబిల్లి మండలం వాడ నర్సాపురం గ్రామానికి చెందిన సురాడా ధర్మతేజను నియమిస్తూ కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ధర్మతేజ తెలిపారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో గల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత క్రీడలతో పాటుగా అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు నెహ్రూ యువ కేంద్ర సంఘతన్ తో కలిసి కృషి చేస్తానన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత పదేళ్లలో దేశాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్ళి అగ్ర స్థానంలో నిలిచేలా చేసిన ఘనత ప్రధాని మోడీదే అని బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ నీ గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల కార్యాలయాన్ని గురువారం వుడ్ పేటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతీయ ఆత్మతో కూడిన పరిపాలన మోడీ అందిస్తున్నారన్నారు. అనేక రంగాల్లో అనేక అభివృద్ధి పనుల్లో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపారన్నారు. ఆంధ్రప్రదేశ్లో వైసిపి టిడిపితో అవినీతి పాలన తప్ప ప్రజా ఉపయోగ పాలన ఏమీ లేదన్నారు. కుటుంబ పాలన మాత్రమే రాష్ట్రంలో నెలకొంది అన్నారు. ఏపీలో ఒక ఎంపీ ఒక ఎమ్మెల్యే లేకపోయినా రాష్ట్ర అభివృద్ధికి కోట్లాది నిధులు బిజెపి కేటాయించింది అన్నారు. అలాంటిది అధికారమిస్తే ఇంకెంత అభివృద్ధి చేస్తుందో ప్రజకు గమనించాలన్నారు. అనకాపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి వి ఎస్ వర్మ, రాష్ట్ర స్పోకెన్ పర్సన్ ఈర్ల శ్రీరామ్ మూర్తి, సెక్రెటరీ పట్టాభి ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా నాయకులు రవి రాజు, మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్ , సీనియర్ నాయకులు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## టి.నగరపాలెంలో శ్రీశ్రీశ్రీ రాధాకృష్ణ స్వామి మందిరం ప్రథమ వార్షికోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): టి.నగరపాలెము పంచాయతీ గొల్లవీది గ్రామం లో శ్రీ రాధాకృష్ణ యూత్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాధా కృష్ణ ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు రాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమం జరిగింది .. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అందరూ వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదము స్వీకరించారు అదేవిధంగా రాధాకృష్ణ యూత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తక్షణమే ప్రత్యేక ఏజేన్సీ డిఎస్సి ప్రకటించాలి




అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకువేలి గిరిజన సంఘం భవన్ లో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వై.అర్ సిపి పార్టీ గత ఎన్నికల హామీలో ప్రతి ఏడాది జనవరిలో మెఘ డిఎస్సి ప్రకటిస్తనని ఎన్నికల వాగ్దానం చేసి 5 ఏళ్లు గడిచివస్తున్న అమలు చెయ్యలేదని ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర క్యాబినేట్ 6100 పోస్టుల డిఎస్సి ప్రకటించింది రాష్ట్ర వ్యాప్తంగా 40 వేలు టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నదని 40 వేలు పోస్టులు తియ్యకుండా పోస్టులు కుదించి కేవలం 6100 పోస్టులు ప్రకటించారు గత ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఏజేన్సీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించలేదని 2014 లో చివరి ప్రత్యేక డిఎస్సి అప్పటి ప్రభుత్వము తీశారని వైసిపి ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్న స్పెషల్ డీఎస్సీ అతీగతీ లేకుండ చేసి ఆదివాసీ నిరుద్యోగులకు అన్యాయం చేసింది జరిగిన క్యాబినేట్ సమావేశంలో స్పెషల్ డీఎస్సీ ప్రకటించకుండా మరోసారి ఆదివాసీ నిరుద్యోగులకు అన్యాయం చేసింది జీఓ నంబర్ 3 రద్దు తర్వత స్పెషల్ డీఎస్సీ లేకుండ పోయింది జీఓ 3 రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏటువంటి చర్యలు తీసుకోలేదు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఏజేన్సీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురెంద్ర డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి. బల్దేవ్. జి.బుజ్జి బాబు.బి.దశరథ్ పాల్గొన్నారు.

## అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్ జోడి రెండో ఎపిసోడ్ ఈ ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానల్గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్ఫిక్షన్ షో సూపర్ జోడీ. సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్ తో సూపర్ జోడీ షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో మాత్రమే!

గత ఆదివారం ప్రసారమైన సూపర్ జోడీ మొదటి ఎపిసోడ్ నవ్వులు, భావోద్వేగాలు, అదిరిపోయే ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించింది. ఫిబ్రవరి 4న రాత్రి 9 గంటలకు ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్ తో జీ తెలుగు ప్రేక్షకులను మరింత ఉర్రూతలూగించనుంది. మొదటి ఎపిసోడ్ లాగే రెండో ఎపిసోడ్ కూడా ప్రతిభ, అందం, వినోదం సమ్మేళనంగా ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది.

ఈ సెలబ్రిటీ డాన్స్ షో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టి బుల్లితెరపై సంచలనంగా మారింది. ఎవర్గ్రీన్ యాంకర్ ఉదయ భాను వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోకి అందాల తారలు మీనా, శ్రీదేవి విజయ్ కుమార్తో పాటు ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. వినోదభరితంగా సాగిన మొదటి ఎపిసోడ్లో నలుగురు డైనమిక్ సెలబ్రిటీ జోడీలు మేఘన - మహేష్, శ్రీ సత్య- సంకేత్, మున్నా-హర్షల మరియు కరమ్ డాలీ తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యంలో ముంచెత్తిన ఈ జోడీల ఆకట్టుకునే ప్రదర్శనలు సూపర్ జోడీ షో రానున్న ఎపిసోడ్లకి ప్రతీకగా నిలిచాయి.

ఇక, 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రమోషన్ లో భాగంగా సూపర్ జోడీ గ్రాండ్ లాంచ్కి మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రిటీ జోడీలైన తనూజ-కృష్ణ, పింకీ-శివ, అంజనా- సంతోష్, దిలీప్-యష్మి ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ భాగం కానున్న సూపర్ జోడీ రెండో ఎపిసోడ్ని చూసేందుకు మీరూ సిద్ధంకండి!

## శ్రీ క్షేత్రంలో ప్రపంచ శాంతికై సుదర్శన హోమం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రపంచ శాంతిని కోరుతూ ప్రత్యేక అభిషేకాలు, సుదర్శన హోమం నిర్వహించారు. చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ ప్రత్యేక అభిషేకాలు ,సుదర్శన హోమం గావించారు.ఈ ప్రత్యేక పూజలులో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

## డి ములగ గ్రామంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం, ములగ పంచాయతీ పరిధిలో గల డి ములగ గ్రామంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరిగింది. గ్రామం ప్రారంభంలో గల కోనేరు గట్టును అనుసరించి 150 మీటర్ల సిసి రోడ్లు రక్షణ గోడ నిర్మాణ కొరకు 87 లక్షల రూపాయల ఏ ఐ పి పంచాయతీ రాజ్ నిధులతో నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గారు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా శంఖుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన కోనేరు అభివృద్ధి మీరూ కోరుకున్న విధంగా చేపట్టడం జరుగుతుంది అని మీకు ఇచ్చిన మాటను నెరవేర్చబోతుండటం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి కి మీరంతా అండగా నిలిచి మళ్లీ ఆయన్ను గెలిపించి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పిలుపు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రెవతమ్మ, ఏఎంసీ చైర్మన్ బాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షుడు బోమ్మి రమేష్, స్థానిక సర్పంచ్ మడక కృష్ణవేణి విశ్వనాథం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బి కృష్ణమూర్తి, జనరల్ సెక్రెటరీ వి గురు రాజు, మండల పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ ఉపాధ్యాయులు, పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయ రంగంలో సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఒక రోజు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి ధర్నా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ లేని కారణంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదిన్నతులు చేపట్టడం లేదని ,దీని వలన అనేక మంది ఉపాధ్యాయులు ఎలాంటి పదోన్నతి పొందకుండానే రిటైర్ అవుతున్నారని కావున తక్షణమే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పి ఎఫ్ ఖాతాలు లేని కారణంగా ఆర్థికంగా నష్ట పోతున్నందున వెంటనే పి ఎఫ్ ఖాతాలు తెరిపించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుభాష్ బాబు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాఠశాలల సంఖ్యను పెంచాలని, పాఠశాలలు ఎదుర్కుంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి.అనిల్ కుమార్ మాట్లాడుతూ., పాటశాలల్లో పర్యవేక్షణ కోసం యం. ఈ. ఓ మరియు డి. వై. ఈ. ఓ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలు జిల్లా శాఖ అధ్యక్షులు మజ్జిగ మదన్మోహన్ ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్ బాబు, కార్యదర్శులు దాసరి రామ్మోహనరావు, చావలి శ్రీనివాస్, ఎస్ చాణిక్య, , ఉపాధ్యక్షులు పి అప్పలనాయుడు, జి భీమారావు, రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్ వి అనిల్ కుమార్, సదాశివుని శంకరరావు, పైడి శ్రీరామమూర్తి, బి చంద్రశేఖర్, జి రాజేష్, కే విజయ్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి సూర్యనారాయణ, ఆమదాలవలస టౌన్ యూనిట్ నుండి బి రామకృష్ణ, వివిధ మండలాల నుంచి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా శాఖ సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, మున్సిపాల్టీల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంటాపై దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికార పార్టీని కోరిన తోట రాజీవ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుట్ర రాజకీయాలకు స్వస్తి పలికి, వాస్తవాలు మాట్లాడాలని విశాఖ నవనిర్మాణ సమితి అధ్యక్షులు తోట రాజీవ్ హితవు పలికారు. ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యావత్ రాష్ట్ర ప్రజానీకానికి గంటా కుట్ర రాజకీయాలు తెలియనివి కాదన్నారు. నిరంతరం అధికార పార్టీలోకి వెళ్లడం కోసం పార్టీ లైన్ ని వీడి అమరావతి వద్దు. మూడు రాజధానులు ముద్దు అని ప్రకటించి విశాఖపట్నంకి ఏదో లబ్ది జరుగుతుందని చూపించి, దొంగ ప్రేమ నటిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రాజీనామా చేస్తున్నానని ప్రకటించడం ఓ బూటకమని విమర్శించారు. టికెట్ ఇచ్చిన పాపానికి నిరంతరం ఆ పార్టీని అవమాన పరుస్తూ, ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజల ను, విశాఖ నార్త్ తల్లిని కించపరుస్తూ... మద్ద తు పలికి గెలిపించిన నాయకుల పరపతిని అగౌరపరిచారని గంటాపై విరుచుకుపడ్డారు. నిజంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ కొరకు మీకు చిత్తశుద్ధి ఉండి ఉంటే దానికి సొంత గనులు కేటాయింపు కోసం బీజేపీతో పొత్తుతో అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఎలాంటి ప్రయత్నం చేయలేదని ప్రశ్నించారు.

కేవలం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మాత్రమే కాకుండా విశాఖపట్నం నగర అభివృద్ధి కోసం కానీ నగర నవ నిర్మాణం కోసం కానీ ఏ రోజు ఎలాంటి ప్రయత్నం చేయలేదని అన్నారు.

అనేక పర్యాయాలుగా విశాఖ ప్రజల ఓట్లు తీసుకొని ఎమ్మెల్యే అయ్యి మంత్రివర్గంలో చేరి ఎన్ని స్కాములు చేశారో ఈ జిల్లా వాస్తవ్యులకు తెలిసిందేనన్నారు. ఆనాడు ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కుటుంబ సభ్యులు ఉద్యోగుల ట్రాన్సర్లు పోస్టింగు కొరకు అవినీతి చేసిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. ప్రతిసారి కొత్త నియోజకవర్గం ఎంచుకొని అక్కడ నాయకులని మోసం చేస్తూ వాళ్ల పరపతిని వాడుకుంటూ తరువాత వారి మీద బురదజల్లే కార్యక్రమం చేయడం వాస్తవం కాదా అన్నారు. ఒక మంత్రిగా ఒక ఎమ్మెల్యేగా ఏనాడైనా విశాఖ నగర అభివృద్ధి కోసం కానీ నిర్మాణం కోసం గానీ చట్టసభల్లో మాట్లాడారా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి గెలిచిన తర్వాత గత నాలుగు సంవత్సరముల తొమ్మిది నెలలో ఎన్నిసార్లు చట్టసభలకు వెళ్లారని అడిగారు.

ఎందుకు చట్టసభల ఎన్నికల మీద అంత ఆరాటం ఎక్కడి నుంచో వచ్చిన గంటాకు విశాఖపట్నం వాస్తవ్యులు అనేక పర్యాయాలు చక్కటి అవకాశం ఇస్తే ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేశారన్నారు.

ఇటివలే గంటా శ్రీనివాసరావు ఉచ్చరిస్తున్న కొన్ని పదజాలాలు చిత్తశుద్ధితో, నిజాయితీ, త్యాగాలు అనే పదాలు మీ నోటి నుండి వినబడడం చాలా హాస్యాస్పదంగా ఉందని, దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని ఎద్దేవా చేశారు. మీ స్వలాభం కొరకు మీ చుట్టూ ఉన్న ధనవంతులు, సంపన్నుల లాబీయింగ్ కొరకు ఏదైనా పదవి కావాలనుకుంటే రాజకీయ బ్రోకర్ పదవిని అధికార పూర్వకంగా ఆయా పార్టీలకు మీకు ఇవ్వాల్సిందిగా కోరతామని వ్యాఖ్యానించారు.

అన్ని రాజకీయ పార్టీలకు తమ మొదటి డిమాండ్ గా స్థానిక నాయకత్వానికి చట్టసభల ఎన్నికల్లో ప్రాధాన్యత కలిగించాల్సిందిగా తోట రాజీవ్ కోరారు. లేనిపక్షంలో ఈసారి స్థానిక నాయకులు, ప్రజల ఆగ్రహాన్ని చవి చూడబోతారని హెచ్చరించారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలకు తమ రెండవ డిమాండ్ గా ఇలాంటి కుట్రపూరిత స్వార్థ వలస రాజకీయ నాయకులకు చట్టసభల ఎన్నికల్లో పరిగణలోకి తీసుకోవద్దని, తీసుకుంటే రాజకీయ పార్టీలకే చెరుపుకోలేని కళంకంగా ఈ విశాఖ ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు. తక్షణమే గంటాపై దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికార పార్టీని కోరారు. అదేవిధంగా గంట మీద సిట్ ఇచ్చిన నివేదికని బహిర్గతం చేసి, తక్షణమే దానిమీద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గృహ నిర్మాణ శాఖ జిల్లా మేనేజర్ గా మేరీగ్రేస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గృహ నిర్మాణ శాఖ విశాఖపట్టణం జిల్లా మేనేజర్ గా మేరీగ్రేస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఇంతవరకు శ్రీకాకుళం జిల్లా హౌసింగ్ మేనేజర్ గా పనిచేశారు. బదిలీపై విశాఖపట్నం జిల్లాకు వచ్చారు. జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం హౌసింగ్ పీడీ దేవరకొండ అఖిలను ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. మేరీగ్రేస్ కు హౌసింగ్ పీడీ, ఇతర అధికారులు, జిల్లా సిబ్బంది ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# 3న జాబ్‌మేళా

**విజయనగరం:** వివిధ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీ కోసం ఈనెల 3న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఇంటెల్ సర్వ్ ఐటి సొల్యూషన్స్ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్-06,ఫైనాన్షియల్ కల్సల్టెంట్-50, ఇంటెల్ సర్వ్‌లో ఫీల్డ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్, ఆఫీసు వర్క్- 25 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆయా పోస్టులను బట్టి ఎస్‌ఎస్‌సి, ఇంటర్, డిప్లమో, డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులని పేర్కొన్నారు. విజయనగరం, తగరపువలస, ఎస్.కోట ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ పేర్లను ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌సిఎస్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లోని జాబ్ సీకర్స్ లాగిన్‌లో నమోదు చేసుకొని, ఈనెల 3న ఉదయం 10 గంటలకు విజయనగరం బిసి కాలనీ సమీపంలోని ప్రభుత్వ ఐటిఐలో జరిగే ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం 8919378915 నంబరుకు సంప్రదించాలని అరుణ సూచించారు.

# పాలకులకు అచ్యుతాపురం రోడ్డు ప్రయాణికుల ఇబ్బందులు పట్టవా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి అచ్యుతాపురం గతుకుల రోడ్డుని వెంటనే పునరుద్ధరించాలని ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విల్లూరి పైడారావు రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు గుండా అనేక గ్రామాల ప్రజలు రోజు ప్రయాణం చేస్తూ ఉంటారనీ రోడ్డు గతుకుల మయం కావడంతో గత నాలుగు సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు .ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ప్రకటనలు చేయడం తప్పితే ప్రజలు బాగోగులు గురించి ఆలోచించే నాథుడే లేదనీ పైడారావు ఎద్దేవా చేశారు

అధికార పార్టీలో రాష్ట్రాన్ని శాసించే నాయకులు పవర్ ఫుల్ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు ఈ రోడ్డు గుండా రోజు ప్రయాణాలు చేస్తుంటారు. అయినప్పటికీ రోడ్డు నిర్మాణం పట్ల తగు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అనకాపల్లి నుండి అచ్యుతాపరానికి సింగిల్ లేయరు తారు రోడ్డు వేయడానికి 7కోట్లతో ప్రతిపాదనలు చేసినా నిధులు మంజూరు చేయించుకోలేని స్థితిలో అధికార పార్టీ పెద్దలు ఉన్నారంటే అభివృద్ధి పట్ల వారికి ఎంత శ్రద్ధగా ఉందో ప్రజలకు అర్థం అవుతుందన్నారు.తెల్లారి లేస్తే పొట్టకూటికోసం ఉద్యోగరీత్యా చిల్లర వ్యాపార రీత్యా నిత్యం ఈ ప్రాంత ప్రజలు ఈ రోడ్డు గుండా రావాల్సిందే అన్నారు.ఈ ప్రాంతఅధికార పార్టీ నాయకులలో సమన్వయ లోపం గ్రూపు రాజకీయాల వాళ్లనే ఈ ప్రాంత ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని పైడారావు అన్నారు.ఇప్పటికైనా ఎన్నికలు ముందు అయినా అధికార పార్టీ నాయకులుకళ్ళు తెరిచి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డుని పూర్తిస్థాయిలో వేయాలని ఈ ప్రాంత అధికార పార్టీ నాయకులనిప్రభుత్వాన్ని పైడారావు కోరారు

# అరకు పార్లమెంట్ అభివృద్ధికి గిరిజనులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు నియోజకవర్గాలలో అభివృద్ధికి, గిరిజనులు సమస్యలు గుర్తించి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ వి హేమ నాయక్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అరుకు పార్లమెంటు పూర్తి స్థాయిలో గిరిజన ప్రాంతం అధికంగా ఉందని అనేక గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆయన అన్నారు. అనేక గ్రామాలకు ఇప్పటికీ రహదారి సౌకర్యం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. అరకు పార్లమెంట్ పరిధిలోని గోదావరి ముంపు మండలాల సమస్యల కి ప్రాధాన్యత ఇస్తాను అని ఆయన అన్నారు, కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్మాణం కి అధిక నిధులు ఇస్తున్నా పోలవరం పూర్తి చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి చెయ్యకుండా గ్రామ పంచాయితీ నిధులు సైతం దారి మళ్లించిందని ఆయన విమర్శించారు, గిరిజన ప్రాంతాల్లో తాను ఇటీవల గిరిజన ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశానని ఆ సమయంలో గిరిజనులు అనేక సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గల ఐటీడీఏలలో మూడు నెలలకు ఒకసారి జరగవలసిన గవర్నమెంట్ బాడీ సమావేశాలు సక్రమంగా జరగడం లేదని దీనివలన గిరిజనుల సమస్యలు చర్చించే పరిస్థితి లేదన్నారు. గిరిజన ప్రాంతంలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా వినియోగంలో పాలించే ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. తాను ఇటీవల ఏడు నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించానని గిరిజనులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నానని అనేక సమస్యలు జిల్లా అధికారులు దృష్టికి తీసుకువెళ్లానన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ బలోపేతంగా ఉందని గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నానని చెప్పారు. అధిష్టానం అవకాశం ఇస్తే అరకు పార్లమెంట్ స్థానానికి పోటీకి సిద్ధంగా ఉన్నానని ఏడు అసెంబ్లీలో నియోజకవర్గాల పరిధిలో గల పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# సంక్షేమ బోర్డుకి తూట్లు పొడిచిన వైసీపీ ప్రభుత్వానికి ఓట్లు తో బుద్ధి చెప్పండి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును తూట్లు పొడిచిన వైసిపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో భవన నిర్మాణ రంగం కార్మికులు తమ ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్షణ కార్మికులు పిలుపునిచ్చారు . గురువారం మండలంలోని మూలపేట గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికులుసమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ బోర్డు నిధులను ఇతరపథకాలు కు దారి మళ్లించి నిర్మాణ కార్మికులకు అన్యాయం చేశారన్నారు. తక్షణమే భవన నిర్మాణ, యితర కార్మికులు కు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం నూతన కమిటీని ఎన్ను కున్నారు గౌరవాధ్యక్షులుగా కోన లక్మణ, గౌ రవ సలహా దారులుగా అధ్యక్షులుగా సి. హెచ్ అప్పలరాజు, కార్యదర్శిగా మారేడుపూడి సత్యనారాయణ, కోశాధికారి గుమ్మాలనాగేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా చిన్ని. సత్తిబాబు, సహాయ కార్యదర్శి సి హెచ్. గణేష్, కమిటీ సభ్యులు గా ఉప్పిలి. ఆదినారాయణ, తోట సత్తిబాబు, గుళివిందుల రాము నాయుడు, బర్ని కాన సత్తిబాబు, పల్ల. పెద్ద నర్సింగరావు, సి. హెచ్. సత్తిబాబు ఎన్నికయ్యారు కార్యక్రమం లో చిన్ని. చిన్న, ఉప్పిలి. పెద్ద సత్తిబాబు, శేలం శెట్టి. రమణ, పల్ల.నర్సింగరావు, పాల్గొన్నారు.

# 80 వ వార్డులో తప్పుడు తడకలతోనే సవరించిన ఓటరు లిస్ట్



జీవీఎంసీ 80వ వార్డు 232 బూత్ లో యధావిధిగా నమోదైన మరణించిన వారి ఓట్లు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని 80వ వార్డు బూత్ నెంబర్ 232లో కొత్తగా విడుదల చేసిన ఓటర్ లిస్ట్ లను యూనిట్ ఇంచార్జ్ కర్రి మల్లేశ్వరరావు బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ మురళి, మల్లేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఈసారి ఎటువంటి లోపాలకు తావు లేకుండా ఓటర్ జాబితాలను రూపొందించామని ఒకవైపు ఎన్నికల సంఘం చెబుతుందని దీనికోసం ఈసారి పూర్తి స్థాయిలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోను రెవెన్యూ అధికారులతో పాటు సిబ్బంది సేవలను వినియోగించు కున్నామని చెప్పినప్పటికీ ఓటర్ లిస్ట్ తప్పుడు తడకలగానే ఉన్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా వారు చెప్పినట్లుగానే జాబితాను తయారు చేస్తున్నారని అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో బూత్ నెంబర్ 232 బూత్ లో తమ పరిశీలనలో 220 బూత్ లో సీరియల్ నెంబర్ 120 కొమ్మోజు రమేష్ సీరియల్ నెంబర్ 130 కర్రి మంగమ్మ సీరియల్ నెంబర్ 144 విల్లూరి సన్నమ్మడు 199 దాడి మహాలక్ష్మమ్మ చనిపోయిన వారి పేర్లు యధావిధిగా ఉంచారు తప్ప ఎటువంటి సవరణలు తొలగింపులు చేయలేదని ఇది కాకుండా సంబంధిత డోర్ నెంబర్లలో వరుస క్రమంలో కాకుండా వరస డోర్ నెంబర్ లో ఉన్న పేర్లు తీసుకువెళ్లి మధ్యలో ఉన్న డోర్ నెంబర్లతో ఓటర్లను మార్పు చేయడం జరిగిందని ఇది చాలా విచారకరమైన విషయమని కేంద్ర ఎన్నికల సంఘం ఒకవైపు,రాష్ట్ర ఎన్నికల సంఘం,జిల్లా ఎన్నికల సంఘాలకు,ఎప్పటికప్పుడే ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ బిఎల్వోలునిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అధికార పార్టీలకు తొత్తులుగా మారుతున్నారని మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఓటర్లను సరి చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని మురళి, మల్లేశ్వరరావు హెచ్చరించారు.

# మేయర్ ను కలిసిన జివిఎంసి అదనపు కమిషనర్ విశ్వనాథన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.ఎన్.విశ్వనాథన్ మర్యాద పూర్వకంగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో కలిసి పుష్పగుచ్చంను అందించారు.

ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ గా నగరానికి ఎన్నో సేవలు అందించి జివిఎంసి అదనపు కమిషనర్ గా బదిలీపై వచ్చిన విశ్వనాథన్ ను మేయర్ అభినందిస్తూ నగర ప్రజలకు మెరుగైన మరిన్ని సేవలు అందించాలని ఆమె కోరారు.

# గిరిజనులతో సహాయ కలక్టర్ ముఖా ముఖి చర్చ



**విజయనగరం:** ఐ.ఏ.ఎస్ శిక్షణలో భాగంగా జిల్లాలో శిక్షణ పొందుతున్న బి.ఎస్.వెంకట త్రివినాగ్ గురువారపు తాటిపూడి జలాశయం వద్ద గ్రామంలో గిరిజనులను కలుసుకున్నారు. వారితో ముఖా ముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారి జీవన విధానాలను, జీవనోపాదుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఈ నెల 3న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సెమినార్ కమ్ అవేర్నస్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 3న శనివారం ఉదయం గం.9:30ని. లకు అనకాపల్లి "వి వి రమణ రైతుభారతి కళ్యాణ మండపంలో ల ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సెమినార్-కమ్- అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. శ్రీను తెలిపారు.

భారతదేశ సాంప్రదాయ చేతిపనుల యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించడానికి ప్రోత్సహించడానికి, అధికారిక ఆర్థిక వ్యవస్థకు మారడం, గ్లోబల్ వాల్యూ చైన్స్‌లో విలీనం చేయడంలో కళాకారులకు సహాయం చేయడానికి, గౌ. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 17.09.2023న పీఎం విశ్వకర్మ యోజనను ప్రారంభించారు. ఇందులో భాగంగా, భారత ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ, డీఎఫ్ఓ విశాఖపట్నం, వివి రమణ రైతుభారతి "అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో పీఎం విశ్వకర్మ పథకంపై సెమినార్-కమ్-అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాలని ప్రతిపాదించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం అనకాపల్లి డి ఆర్ డి ఎ,, డి ఎల్ డి ఓ, సి ఎస్ సి, డిపిఓ, ఏపీ ఎస్ ఎస్ డి స, ఎల్ డి ఎం, జిల్లా విలేజ్ సెక్రటేరియట్ , వార్డు సెక్రటేరియట్, ఎన్జీవో సంఘాలకు చెందిన నిపుణులు, టేక్ హోల్డర్స్ హస్త కళాకారుల సంఘాల వారు పాల్గొంటున్నారు.

పీఎం విశ్వకర్మ పథకంపై ఈ సెమినార్-కమ్-అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడం, వాటాదారులలో అవగాహన కల్పించడం పీఎం విశ్వకర్మ పోర్టల్‌లో వివిధ వ్యాపారాల చేతివృత్తులవారి రిజిస్ట్రేషన్లను పెంచడం ప్రధాన లక్ష్యం. కావున, అధికారులు, సిబ్బంది & కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వివిధ ట్రేడ్‌ల రిజిస్ట్రేటన్‌లను పెంచడానికి సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమానికి (సెమినార్-కమ్- అవేర్‌నెస్ ప్రోగ్రామ్) పాల్గొనవలసినదిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# కోటపాడులో కోటి కాంతుల సంక్షేమ బావుటా



**కోటపాడు:** వృద్ధాప్యంలో ఉన్న తమ జీవితాలకు ఈ ప్రభుత్వంలో పొందుకుంటున్న 3000 రూపాయల పింఛను నెలంతా గౌరవంగా జీవించేందుకు ఎంతగానో తోడ్పడుతున్నాయని, తమకు న్యాయం చేసిన సీఎం జగన్ తమకు పెద్ద కొడుకుతో సమానమని, జగన్ ఋణం తీర్చుకోలేనిదని పలువురు వృద్ధులు గడప గడపకు విచ్చేసిన పంచాయతీ రాజ్ మంత్రి ముత్యాలనాయుడుకి తెలిపారు.

కోటపాడు లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అయన పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఉన్న అరకొర సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయలేని నాయకులకు, అధికారుల దిశానిర్దేశం చేశారు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పలకరించి వారికీ అర్థిక సహాయం అందించారు. ఎటువంటి ఆధారం లేకుండా దయనీయమైన అవస్థలో ఉండి మంత్రికి వారి సమస్యను ఏకరువు పెట్టగా, మంత్రి స్పందించి ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు, పింఛను అమలు అయ్యేవరకు ప్రతి నెలా పింఛను మొత్తాన్ని సొంతంగా అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం

గ్రామంలో 5 లక్షల రూపాయల MGNREGS నిధులతో శ్రీశ్రీశ్రీ రావాలమ్మ తల్లిగుడి వరకు నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, 18 లక్షల రూపాయలతో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మండపాన్ని, 1.20 కోట్ల రూపాయల నిధులతో 1 నుండి 7వ వార్డు వరకు అంతర్గత సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలను, 10 లక్షల రూపాయలతో దిగువ యాతపేట నుండి నిర్మించిన సిసి డ్రైనేజ్ వ్యవస్థ, 20.80 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనాన్ని, జల్ జీవన్ మిషన్ లో భాగంగా 2.20 లక్షల రూపాయల ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు నూతన వాటర్ ట్యాంక్ ను ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, మండల, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రీ సత్యం, పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకులాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, కళాశాలల్లో జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 23వ తేదీ లోగా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని యలమంచిలి గురుకులం ప్రిన్సిపాల్ యమ్. మాణిక్యం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ తరగతి ఇంగ్లిష్ మీడియంలో ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో వివిధ కోర్సులలో ప్రవేశాలకు కూడా దరఖాస్తులను సమర్పించాలని కోరారు. ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు కల్పిస్తారని, మార్చి 10వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు 5వ తరగతి ప్రవేశ పరీక్ష జరుగుతుందని చెప్పారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 వరకు జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన పాఠశాల భవనం, తరగతి గదులు, ఆట స్థలం, సిబిఎస్ఈ తరహాలో విద్యనందించడం జరుగుతుం దని ఆమె పేర్కొన్నారు.ఈ సదవకాశాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా విద్యార్థులు విని యోగించు కోవాలన్నారు.ఇతర వివరాలకు దగ్గర్లో ఉన్న గురుకుల పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

# భీమిలి మున్సిపాలిటీ మైదానంలో రగ్బీ ఆటలు పోటీలు




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసు రావు ప్రోత్సాహంతో సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాస రావు అధ్వర్యంలో శుక్రవారం రగ్బీ ఆటల పోటీలు నిర్వహించబడును.

రగ్బీ ఛాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ గా కైతపల్లి శ్రీనివాసరావు వ్యవరిస్తున్నారు. విశాఖపట్నం రగ్బీ అసోసియేషన్ అధ్యక్షునిగా లలిత్ కుమార్,కార్యదర్శిగా కిషోర్ కుమార్, కోశాధికారిగా అరుణ్ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఈ ఛాంపియన్షిప్ లో రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామానుజ నేయులు పాల్గొంటున్నారు. నేషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్, రగ్బీ ఇండియా శ్రీ Noel MATHEW SYAM అబ్సర్వేయర్‌గా విచ్చేయుచున్నారు. ఈ టోర్నమెంట్ రగ్బీ ఛాంపియన్షిప్ కు ముఖ్య అతిథిగా ముత్తంశెట్టి శ్రీనువాసు రావు విచ్చేసి ప్రారంభిస్తున్నారు.

కైతపల్లి శ్రీనివాసరావు మాట్లడుతూ ఈ రగ్బీ ఆట అమెరికాలో చాలా ప్రాముఖ్యం ఉన్న క్రీడ.2016 రియో ఒలింపిక్స్ లో, ఈ రగ్బీ క్రీడ చేరింది. అలాగే ఏసియన్ గేమ్స్, నేషనల్ గేమ్స్, ఆల్ ఇండియా యూనివర్సిటీ గేమ్స్ మరియు నేషనల్ స్కూల్ గేమ్స్ లో అండర్- 14, అండర్-17 లలో రెగ్యులర్ గా ఈ పోటీలు నిర్వహిస్తున్నారు.

ప్రస్తుతం 'ఖేలో ఇండియా'లో భాగంగా ఈ రగ్బీ పోటీలు కూడా జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో 2016న రగ్బీ క్రీడా పరిచయమైనది. అప్పటినుంచి క్రమం తప్పకుండా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలలో పోటీలు నిర్వహిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ కు స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు గుర్తింపు కూడా ఉంది అన్నారు. ప్రస్తుతం విశాఖపట్నంలో జరిగే అండర్-14 పోటీల్లో 13 జిల్లాలు నుంచీ సుమారు 400 మంది పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాసరావు తన సొంత నిధులతో నిర్వహిస్తున్నారు.

# సాగర సంగ్రామ దీక్షను విజయవంతం చేయండి



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గోకవాడ గ్రామంలో సిపిఎస్ రద్దు కొరకు ఫిబ్రవరి 4న విశాఖపట్నంలో ఏపీసిపిఎస్ఈఏ ఆధ్వర్యంలో జరబోయే సాగర సంగ్రామ దీక్ష గోడ పత్రికలను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటపతిరాజు మాట్లాడుతూ నేటి ప్రభుత్వం వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి చేయకపోగా జిపిఎస్ అనే మోసపూరిత విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగులను నమ్మించి మోసగించిందన్నారు. అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు 20 వేల కోట్లకు పైగా బకాయిలను చరిత్రలో ఎన్నడూ లేని విధంగాప్ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడిందని, తక్షణమే సిపిఎస్ రద్దుతో పాటుగా ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని, నూతన పిఆర్సిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఉద్యమమే మార్గముగా ఆదివారం నాడు ఉద్యోగ ఉపాధ్యాయులంతా భారీ సంఖ్యలో హాజరై సాగర సంగ్రామ దీక్షను విజయవంతం చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలుగజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాధరావు అనకాపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధర్మారావు, దుర్గాప్రసాద్ విశాఖపట్నం ఏపీటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటాను శ్రీనువాసరావు, రామకృష్ణారావు, అల్లూరి సీతారామరాజు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధనుంజయ్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి ఎపిటిఎఫ్ నాయకులు విజయశ్రీ, ఫాతిమా మోబిన్ బేగం, కొండలరావు, శ్రీనివాసరావు, సరళాదేవి, రాజానమంగమ్మ,ఏపీ సిపిఎస్ఈఏ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోటూరు త్రినాధస్వామి , వివిధ నాగేశ్వరరావు ఎంఎస్ మూర్తి, రాము,అశోక్, సామ్రాట్ బి.శ్రీను, అప్పలరాజు వివిధ మండలాల ఉపాధ్యాయ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పేరుతో ఎన్నికల ప్రసంగం

**విశాఖపట్నం (విశాఖ సమాచారమ్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కేవలం బడ్జెట్ పేరుతో చేసిన ఎన్నికల ప్రసంగమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు.

స్వతంత్ర భారతదేశంలో ఇలాంటి చెత్త బడ్జెట్‌ను ఏనాడూ చూడలేదని దుయ్యబట్టారు. గత పదేళ్లలో అభివృద్ధి చేశామని చూపించిన లెక్కలకు, వాస్తవాలకు ఏ మాత్రం పొంతన లేదని, పైగా వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని చెప్పుకోవడం ఎన్నికల ర్యాలీల్లో చేసిన ప్రసంగంలా ఉందని అన్నారు.

'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' వంటి పదాలను మోదీ ప్రసంగంలో తరచూ వింటూనే వున్నామని, కానీ ఏనాడూ వాటి అర్థాలకు అనుగుణంగా ఆయన పాలన లేదని, పైగా రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేశారని గుర్తుచేశారు.

గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. అదానీ, అంబానీలకు ప్రజల ఆస్తులను మూకుమ్మడిగా అప్పగించడమే గుణాత్మక మార్పా అని ప్రశ్నించారు.

రైతులు, మహిళలు, యువకులు, పేదలు గత పదేళ్లలో అభ్యున్నతి సాధించారని ఆర్థికమంత్రి చెప్పిన ప్రతిమాట పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. వారిలో ఏ ఒక్క వర్గమూ బాగుపడలేదని అన్నారు. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెపుతూనే, మరో వైపు 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని అంటున్నారని, పేదరికం లేకపోతే ఉచిత రేషన్ ఎందుకు ఇవ్వాల్సి వస్తుందని, నిర్మల తర్కం అర్థ రహితమని వ్యాఖ్యానించారు.



పీఎం కిసాన్ కింద ఏటా 11.8 కోట్లను రైతన్నకు అందిస్తున్నామని, 4 కోట్ల మందికి పంటల బీమా అందిస్తున్నామని చెప్పుకున్నారని, వారి లెక్కలబట్టి చూసినా, నేటికీ 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతుల్లో కనీసం 60 శాతం మందిని ప్రభుత్వం విస్మరించిందని స్పష్టంగా తెలుస్తున్నదన్నారు. రైతుల ఆత్మహత్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. కనీస మద్దతు ధర కంటి తుడుపుగా ఉందని అన్నదాతలే ఘోషిస్తున్నారని, వారి ఆవేదన మోదీకి వినపడ లేదా అని రామకృష్ణ ప్రశ్నించారు.

2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చామని, మహిళల అభ్యున్నతిని కళ్లారా చూశామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో 20 కోట్లమందికి ఉద్యోగాలు ఇచ్చి ఉండాలని, ఆ లెక్కలేవో చెప్పాలని కోరారు. భారత్‌లో నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగిందని, పేదరికంలో దేశం ఏ మాత్రం తగ్గలేదని ప్రపంచ నివేదికలే చెపుతున్నాయని గుర్తుచేశారు.

ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని, అసలు బ్యాంకింగ్ ఖాతాల్లో దాని శాతమెంత? ఇది విని మహిళాలోకం విస్తుపోతున్నదని, అదే జరిగి ఉంటే మహిళా పేదరికం ఇంత తీవ్రస్థాయిలో ఎందుకుంటుందన్నారు. దేశ సంపదలో మహిళల ఆస్తుల విలువ 2 శాతం మాత్రమే. ఈ విషయం మహిళా మంత్రికి తెలీదా?

రుణవ్యవస్థపై చెప్పిన గణాంకాలన్నీ కాకిలెక్కలని కొట్టిపారేశారు. విదేశీ పెట్టుబడిదారులకు బార్లా తలుపులు తెరవడం, అదానీ, అంబానీల్లాంటి కార్పొరేట్ శక్తులకు ప్రజా ఆస్తులను అప్పగించడం వంటి దుశ్చర్యలు మోదీ సర్కారు గత పదేళ్లలో చేసిందని, ఇప్పుడు దాన్ని కొనసాగిస్తామని నిర్మల ప్రసంగంలో ఆమె చెప్పకనే చెప్పారని వ్యాఖ్యానించారు.

రాష్ట్రాలకు సహకారం ఇస్తున్నామని చెప్పడం కూడా పద్ధతిలేని మాటలకు నిదర్శనమని రామకృష్ణ అన్నారు. మోదీ పాలనలో రాజ్యాంగ సమాఖ్య వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమైందన్న విషయం నిజం కాదా? కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగానే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతినలేదా? జీఎస్టీ బకాయిలతో రాష్ట్రాలు విలవిలలాడుతున్నాయని గుర్తుకు రాలేదా?

పైగా, ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ పన్నువిధానంలో ఎలాంటి మార్పుల్లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ బడ్జెట్ పూర్తిగా నిరాశానిస్పృహలను కలిగిస్తున్నది. ఇంత నిరాశాజనకమైన బడ్జెట్‌ను ఏనాడూ చూడలేదు. ప్రస్తుతానికి ఎన్నికల ప్రసంగం చేసిన నిర్మల సీతారామన్ మరోసారి బడ్జెట్‌ను ఏమైనా ప్రవేశపెడతారా? అన్న సందేహం కలుగుతోందని రామకృష్ణ ఎద్దేవా చేశారు.

ఇవన్నీ ఒక ఎత్తయితే, ఆంధ్రప్రదేశ్‌కు మోదీగారు ఇంకోసారి మొండిచేయి చూపడం మరో ఎత్తు. బడ్జెట్‌లో ఏపీ ప్రస్తావన లేనేలేదు. గతంలో ఆంధ్రాకు పార్లమెంటు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? దీనిపై ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే స్పందించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. పదేళ్లలో ఎంతో మోసపోయిన పేదలు, రైతులు, మహిళలు, యువకులు రానున్న ఎన్నికల్లో మోదీని ఓడించడం ఖాయమని అన్నారు.

# అరకు లోక్ సభ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి కురుసా ఉమా మహేశ్వర రావు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు లోక్ సభ పరిధిలో ఏడు అసెంబ్లీలో గెలుపే దిశగా పనిచెయ్యటానికి ప్రతీ బీజేపీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు అన్నారు, గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ మతి దగ్గుబాటి పురందేశ్వరి అదేశాలతో పాడేరు లో లోక్ సభ ఎన్నికల కార్యాలయం వర్చువల్ గా ప్రారంభించడానికి బీజేపీ నాయకులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు , బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ దుక్కెరి ప్రభాకర్ అధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ సమావేశం లో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం అయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు వర్చువల్ గా ఈ రోజు లోక్ సభ ఎన్నికల కార్యాలయాలను నర్సాపురం పార్లమెంట్ నుంచీ 25 లోక్ సభ ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించారాని అన్నారు,పొత్తులతో సంబంధం లేకుండా ఎన్నికల కు బీజేపీ శ్రేణులు సిద్ధం గా వున్నారని పేర్కొన్నారు, పాడేరు అరకు అసెంబ్లీ లో శాసన సభ్యులు మరియు అరకు పార్లమెంట్ సభ్యులను గెలిపించుకునేందుకు గ్రౌండ్ లెవెల్ నుంచీ నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని, అన్నీ వర్గాల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయల నిధులు ఇస్తుందన్నారు,టీడీపీ, వైసీపీ పాలనను చూసి విసిగి పోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో ప్రత్నా మ్నాయం గా బీజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు, అనంతరం జరిగిన మండల సమావేశం లో బీజేపీ రాష్ట్ర నాయకులు కురుస పార్వతమ్మ, మఠం శాంత కుమారి మాట్లాడుతూ ఈ నెల 4 నుంచీ 11 వ తారీఖు వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్లెకు పోదాం కార్యక్రమం ను పాడేరు మండలం లో కూడ విజయవంతం గా నిర్వహించాలని కోరారు, మండలం లోని 250 గ్రామాలకు పలువురు బీజేపీ నాయకులను ఇంచార్జి లుగా నియమించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ,పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణ రావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మఠం శాంత కుమారి, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర మేధావుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కురుస పార్వతమ్మ,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి శివ కృష్ణ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ నందోలి శివ కృష్ణ, పాడేరు సోషల్ మీడియా కన్వీనర్ దుక్కెరి ప్రభాకర్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాపిటి రాజు,సింహ చలం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిరియాల యంత్రాల దరఖాస్తుల గడువు ఐదవ తేదికి పెంపు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డ్ సహకారంతో గిరిజన రైతులకు మిరియాలు వలిచి, శుభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి గత నెల 31వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని గతం లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించిన విషయం విదితమే. అయితే పలువురు రైతుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తుల గడువును ఈ నెల ఐదవ తేది వరకు పెంచినట్లు కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు. మిరియాలు వలవడానికి, ఎండబెట్టిన తర్వాత శుభ్రం చేయడానికి ఉపయోగపడే యంత్రాలు 75శాతం రాయితీపై గిరిజన రైతులకు అందిస్తామని చెప్పారు. విద్యుత్తు, డీజిల్, పెట్రోల్ తో ఈ యంత్ర పరికరాలు వినియోగించుకోవచ్చన్నారు. ఆసక్తి కలిగిన గిరిజన రైతులు ఈనెల ఐదవ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు కుల ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా నంబరు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరిచి ఐటిడిఏ కార్యాలయంలో ఉన్న స్పైసెస్ బోర్డ్ ఆఫీసులో గాని, కలక్టర్ కార్యాలయంలో గాని దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఆసక్తి కలిగిన గిరిజన రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పూర్తి వివరాలకు 9381045818 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని స్పష్టం చేశారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676